# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 23-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:125 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఢాకాలో విమాన ప్రమాదం..

"నా పిల్లలను తీసుకోవడానికి స్కూల్ గేట్ వద్దకు వెళ్లాను. ఒక్కసారిగా ఏదో వెనుక నుంచి వచ్చినట్లు అనిపించింది. తిరిగి చూసేసరికి, ఒక భారీ పేలుడు శబ్దం... కేవలం మంటలు, దట్టమైన పొగ మాత్రమే కనిపించాయి!".. ఢాకాలోని మైల్‌స్టోన్ స్కూల్ అండ్ కాలేజీలో ఉపాధ్యాయుడైన మసూద్ తారిక్ చెప్పిన మాటలివి.

### నిమిష ప్రియ విడుదల కాబోతోంది

యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటోన్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసులో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో తాజాగా ప్రజాశాంతి పార్టీ నేత కేఏ పాల్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. తాను నిమిష ప్రియను జైలు నుంచి విడిపించే ప్రయత్నం చేస్తున్నానని, ఆమె జైలు నుంచి విడుదల కాబోతోందని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

- టీజీ టెట్ ఫలితాల్లో 33.98 శాతం అభ్యర్థుల ఉత్తీర్ణత
- జూన్ 18 నుంచి 30 వరకు జరిగిన పరీక్షలకు 1,37,429 మంది హాజరు
- మొత్తం మీద 30,649 మంది అభ్యర్థులు క్వాలిఫై అయినట్లు విద్యాశాఖ వెల్లడి






కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే రేవంత్ సర్కార్

# కిట్లను ఇవ్వడం లేదు

## - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: ఈ నెల 24న తన పుట్టిన రోజు సందర్భంగా ఐదు వేల మంది తల్లులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేసీఆర్ కిట్లను అందించారు. "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ భవన్ లో మంగళవారం కేసీఆర్ కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.... కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే రేవంత్ సర్కార్ కిట్లను ఇవ్వడం లేదని ఆరోపించారు. కేసీఆర్ కిట్ లతో మాతాశిశు మరణాలు తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయని గుర్తుచేశారు.కేసీఆర్ కు మంచి పేరు వస్తుందన్న ఉక్రోశంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ఇవ్వడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్(హయాంలో ఇచ్చిన కేసీఆర్ కిట్లతో మాత శిశు మరణాలు గణనీయంగా తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయని చెప్పారు. తన పుట్టిన రోజు సందర్భంగా కేసీఆర్ కిట్లను ఇస్తానని ప్రకటించిన కేటీఆర్, "గిఫ్ట్ ఏ స్మైల్"లో భాగంగా హైదరాబాద్ కు చెందిన తల్లి బిడ్డలకు తెలంగాణ భవన్లో కేసీఆర్ కిట్లను అందజేశారు. గత 20 నెలల నుంచి కేసీఆర్ కిట్లను ఇవ్వకపోవడంతో చాలా మంది తల్లులు బాధపడుతున్నారని కేటీఆర్వెల్లడించారు. అందుకే తన పుట్టిన రోజు సందర్భంగా 5 వేల మంది తల్లులకు సిరిసిల్లలో కేసీఆర్ కిట్లను ఇవ్వనున్నట్లు సూచించారు. 2014కు ముందు నేను రాను బిడ్డో సర్కారు దవఖానకు అని జనాలు భయపడేవారన్న కేటీఆర్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ తీసుకున్న చర్యలతో సర్కార్ దవాఖానాకే పోవాలని జనాలంతా అనుకున్నారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చిన కేసీఆర్ కిట్లను గత 20 నెలల నుంచి రేవంత్ సర్కార్ ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ మీద ఉన్న అంతులేని ద్వేషం, కోపమే ఇందుకు కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ విమర్శించారు.

- 24న ఐదు వేల మంది తల్లులకు కేసీఆర్ కిట్లు పంపిణీ
- "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ భవన్ లో మంగళవారం కేసీఆర్ కిట్ల పంపిణీ
- కేసీఆర్ కిట్ లతో మాతాశిశు మరణాలు తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయి
- గత 20 నెలల నుంచి కేసీఆర్ కిట్లను ఇవ్వకపోవడంతో చాలా మంది తల్లులు బాధపడుతున్నారని కేటీఆర్ వెల్లడి
- కేసీఆర్ మీద ఉన్న అంతులేని ద్వేషం, కోపమే ఇందుకు కారణం

## ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం


- ఉప రాష్ట్రపతి రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి
- నిన్న పదవికి రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్



న్యూఢిల్లీ,జూలై22,(నిజం చెపుతాం) ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. ఆయన రాజీనామా వెంటనే అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ మేరకు ధన్ ఖడ్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు సంతకం చేసి లేఖను హోంశాఖకు పంపించారు. కాగా, సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాగా చైర్మన్ హోదాలో జగదీప్ ధన్ ఖడ్ రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించారు.

## 11వేల యూట్యూబ్ ఛానల్లపై గూగుల్ వేటు

- అసత్య ప్రచారాలను వ్యాప్తి చేస్తున్నాయంటూ 11 వేల యూట్యూబ్ ఛానళ్లపై గూగుల్ వేటు
- వేటు పడిన వాటిలో ఒక్క చైనాకు చెందినవే 7,700 ఛానళ్లు
- భారత్‌లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా పార్టీకి సంబంధించి ప్రచారాలు చేస్తున్నట్లు గుర్తింపు
- రష్యాకు చెందిన 2 వేలకు పైగా యూట్యూబ్ ఛానళ్ల తొలగింపు




## శ్రీశైలం నుంచి సాగర్‌లోకి కృష్ణమ్మ పరవళ్లు

- నాగార్జున సాగర్‌కు జలకళ.
- నిండుకుండను తలపిస్తున్న నాగార్జునసాగర్ జలాశయం.
- ఈ సీజన్ లో రెండోసారి తెరుచుకున్న శ్రీశైలం ప్రాజెక్ట్ గేట్లు
- సాగర్ కు పెరిగిన ఇన్ ఫ్లో




## సూర్యాపేటలో భారీ దొంగతనం

- గ్యాస్ కట్టర్‌తో షట్టర్ కోసేసిన దుండగులు
- లాకర్ గదిలోని 8 కిలోల బంగారు నగలు, రూ. 18లక్షలు చోరీ
- యూపీకి చెందిన ముఠా ఈ దొంగతనానికి పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక నిర్ధారణ



సూర్యాపేట,జూలై22,(నిజం చెపుతాం) సూర్యాపేటలోని ఓ బంగారం దుకాణంలో భారీ చోరీ జరిగింది. దుండగులు పెద్దమొత్తంలో నగలు, నగదు ఎత్తుకెళ్లారు. సినీఫక్కీలో దొంగతనానికి పాల్పడిన దుండగులు రూ. 7కోట్ల విలువైన 8 కిలోల బంగారు ఆభరణాలను, రూ. 18లక్షల నగదును ఎత్తుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట పట్టణంలోని స్థానిక మహాత్మాగాంధీ రోడ్డులోని సాయి సంతోషి నగల దుకాణం వెనుక ఉన్న బాత్‌రూం గోడకు రంధ్రం చేసి దొంగలు లోపలికి ప్రవేశించారు. లాకర్ గది ఇనుప షట్టర్‌ను తమతో పాటు తెచ్చుకున్న గ్యాస్ కట్టర్‌తో కట్ చేశారు. అనంతరం లాకర్ గదిలోకి ప్రవేశించి అందులోని బంగారు నగలు, నగదు ఎత్తుకెళ్లారు.

## ఎస్ఐఆర్‌పై వివరణ ఇచ్చిన ఎన్నికల సంఘం

- ఎస్ఐఆర్ నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించడం కోసమేనన్న ఈసీ
- సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన ఈసీ
- ఎస్ఐఆర్‌ను కొన్ని మీడియా సంస్థలు తప్పుగా చిత్రీకరిస్తున్నాయన్న ఈసీ




## పల్నాడు జిల్లాలో రోడ్డు ప్రమాదం

- ఆటోను ఢీకొన్న మినీ లారీ
- నలుగురు మృతి, మరో నలుగురికి గాయాలు
- కనమర్లపూడి గ్రామ సమీపంలో ఘటన



పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. కనమర్లపూడి గ్రామ సమీపంలో ఆటోను మినీ లారీ ఢీకొన్న ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం పాలయ్యారు, మరో నలుగురు గాయపడ్డారు. వినుకొండ రూరల్ సీఐ ప్రభాకరరావు తెలిపిన వివరాల ప్రకారం, శావల్యాపురం మండలం కారుమంచి గ్రామానికి చెందిన అన్నదమ్ములు బత్తుల శ్రీనివాసరావు, వెంకట్రావు కుటుంబాల మధ్య భూ తగాదా నడుస్తోంది. ఈ క్రమంలో నిన్న సాయంత్రం ఇరు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. ఈ ఘర్షణలో ఒకరికి గాయాలయ్యాయి. బాధితులు శావల్యాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, స్వల్పంగా గాయపడిన వ్యక్తిని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లాలని పోలీసులు సూచించారు.

## నితీశ్ కుమార్‌ను తప్పించడానికే ధన్‌ఖడ్ రాజీనామా

- సొంత పార్టీ నేతను సీఎం సీట్లో కూర్చోబెట్టాలని బీజేపీ భావిస్తోందని వ్యాఖ్య
- అసెంబ్లీ ఎన్నికలకు ముందే ప్రణాళికతో ధన్‌ఖడ్‌తో రాజీనామా చేయించిందన్న ఆర్జేడీ
- ఆర్జేడీ ఆరోపణలను ఖండించిన బిహార్ ఎన్డీయే నాయకులు




## తిరుమలలో ఘనంగా శ్రీవారి పల్లవోత్సవం




- మలయప్ప స్వామికి మైసూరు సంస్థానం ఆతిథ్యం
- కర్ణాటక సత్రం వద్ద స్వామివారికి స్వాగతం పలికిన మైసూర్ సంస్థానం ప్రతినిధులు
- టీటీడీ చైర్మన్ కు జ్ఞాపికను అందజేసిన మైసూర్ మహారాణి ప్రమోదాదేవి

# తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (%ు+ ుజు%) ఫలితాలను విద్యాశాఖ విడుదల చేసింది. జూన్ 18 నుంచి 30 వరకు నిర్వహించిన పరీక్షకు 1,37,429 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ ఫలితాల్లో 33.98 శాతం అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం మీద 30,649 మంది అభ్యర్థులు క్వాలిఫై అయినట్లు విద్యాశాఖ వెల్లడించింది. టెట్ ఫలితాలను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మంగళవారం ఆన్ లైన్ లో నేరుగా విడుదల చేశారు. పేపర్ 1,2 లకు ఏడు భాషల్లో పరీక్ష నిర్వహించారు. పేపర్ 1 పరీక్షకు 47,224 మంది హాజరైతే.. 29,043 మంది పాస్ అయ్యారు. పేపర్ 2లో మ్యాథ్స్ అండ్ సైన్స్ పేపర్ లో 48,998 మంది పరీక్ష రాస్తే 17,574 మంది క్వాలిఫై అయ్యారు. పేపర్ 2 లోని సోషల్ స్టడీస్ లో 41,207 మంది ఎగ్జామ్ రాస్తే 13,075 మంది ఉత్తీర్ణులయ్యారు. అధికారిక ఎ ా బ ్ ా స ు ట ్ %ఫ్ట్రజూ:'//స్త్రవ.ఖజూశీఅశ్రీఱఅవ.ఱఅ/స్త్రవ/=వంబశ్రీఖీతీశీత్% లో అభ్యర్థులు తమ ఫలితాలు చూసుకోవచ్చని అధికారులు తెలిపారు.

# 11వేల యూట్యూబ్ ఛానళ్లపై గూగుల్ వేటు..

అసత్య ప్రచారాలను వ్యాప్తి చేస్తున్నాయనే కారణంతో వివిధ దేశాలకు చెందిన సుమారు 11 వేల యూట్యూబ్ ఛానళ్లను తాజాగా గూగుల్ తొలగించింది. వీటిలో చైనా, రష్యాకు చెందిన ఛానళ్లు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. ఇలా వేటు పడిన వాటిలో ఒక్క చైనాకు చెందినవే 7,700 ఉన్నట్లు గూగుల్ పేర్కొంది. అవి భారత్‌లో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా పార్టీకి సంబంధించి ప్రచారాలు చేస్తున్నట్లు గుర్తించింది. ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను ప్రశంసిస్తూ కంటెంట్‌ను పోస్టు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే రష్యాకు చెందిన 2 వేలకు పైగా యూట్యూబ్ ఛానళ్లను తొలగించినట్లు వెల్లడించింది. నాటో, ఉక్రెయిన్‌లను విమర్శిస్తూ రష్యాకు మద్దతుగా సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు గుర్తించామని గూగుల్ పేర్కొంది. అంతేగాక రష్యాలోని పలు సంస్థలకు సైతం ఈ ఛానళ్లతో సంబంధాలు ఉన్నట్లు తెలిపింది. చైనా, రష్యాతో పాటు ఇజ్రాయెల్, తుర్కియే, ఇరాన్, ఘనా, అజర్‌బైజాన్, రొమేనియాకు చెందిన యూట్యూబ్ ఛానళ్లను కూడా తొలగించినట్లు వెల్లడించింది. ఆయా దేశాలకు చెందిన యూట్యూబ్ ఛానళ్లు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా, శాంతి భద్రతాలకు విఘాతం కలిగించేలా నిరాధార వార్తలు, కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నందున చర్యలు తీసుకున్నట్లు గూగుల్ స్పష్టం చేసింది.

# శ్రీశైలం నుంచి కృష్ణమ్మ పరవళ్లు..

నాగార్జునసాగర్,విజయక్రాంతి: జూరాల, సుంకేసుల నుంచి శ్రీశైలానికి లక్షకు పైగా క్యూసెక్కుల వరద ప్రవాహం చేరుకుంటోంది. జూరాల 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని రిలీజ్ చేస్తున్నారు అధికారులు. శ్రీశైలం జలాశయం(%ూతీఱయఖఱశ్రీఖఎ =వంవతీజశీఱతీ%) పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 883 అడుగులుగా ఉంది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 215 టీఎంసీలుకాగా, ప్రస్తుత నీటినిల్వ 208 టీఎంసీలుగా ఉంది. వరద ప్రవాహం కొనసాగుతుండటంతో కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి చేసి 67,346 క్యూసెక్కుల నీరు నాగార్జున సాగర్ కు విడుదల చేస్తున్నారు.మరోవైపు శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ కు వరద ప్రవాహం కొనసాగుతుంది. నాగార్జున సాగర్ నీటిమట్టంగత 22 రోజుల్లోనే 55 అడుగుల మేర పెరగడం విశేషం. నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు ప్రస్తుతం 570 అడుగులకు చేరుకుంది. మరో 20అడుగులు పెరిగితే.. పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకోనుంది.

# ఎస్ఐఆర్‌పై వివరణ ఇచ్చిన ఎన్నికల సంఘం

నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించడమే లక్ష్యంగా ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం చేపట్టామని, దీనివల్ల ఓటర్లకు ఎలాంటి నష్టం ఉండదని ఎన్నికల సంఘం (ఈసీ) స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో ఈసీ కౌంటర్ దాఖలు చేసింది. సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై నిన్న ఈసీ కౌంటర్ దాఖలు చేసింది. బీజేపీ, దాని మిత్రపక్షాలకు లబ్ధి చేకూరే విధంగా బీహార్ ఓటర్ల జాబితాలో మార్పులు చేశారన్న ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ మరోమారు తోసిపుచ్చింది. ఈసీ తన రాజ్యాంగ బాధ్యతలను నిర్వర్తిస్తోందని తెలిపింది. అయితే, కొన్ని మీడియా సంస్థలు మాత్రం ఎస్ఐఆర్‌ను తప్పుగా చిత్రీకరిస్తున్నాయని సుప్రీంకోర్టు దృష్టికి ఈసీ తీసుకొచ్చింది.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.అయితే, ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఎన్నికల సంఘం జారీ చేసిన ఐడీ కార్డును పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈసీని అనుమానించడానికి ఏమీ లేదని, ఈ అంశంపై మరింత విచారణ జరగాల్సి ఉన్నందున విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది.

# నితీశ్ కుమార్‌ను తప్పించడానికే ధన్‌ఖడ్ రాజీనామా

బీహార్‌లో నితీశ్ కుమార్‌ను తప్పించి సొంత పార్టీ నేతను ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టాలని బీజేపీ భావిస్తోందని, అందుకే జగదీప్ ధన్‌ఖడ్‌తో రాజీనామా చేయించిందని ఆర్జేడీ ఆరోపించింది. ఉపరాష్ట్రపతి పదవికి ధన్‌ఖడ్ నిన్న రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ రాజీనామాపై విపక్షాలు భిన్నంగా స్పందిస్తున్నాయి. నితీశ్ కుమార్‌ను అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే మార్చడానికి వీలుగా ధన్‌ఖడ్‌తో రాజీనామా చేయించారని ఆర్జేడీ చీఫ్ విప్ అక్తారుల్ ఇస్లాం షాహిన్ అన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి ఖాయం కావడంతో వారిలో నిరాశ పెరిగిపోయిందని అన్నారు. చాలా కాలం క్రితం ఒక సీనియర్ బీజేపీ నాయకుడు నితీశ్‌ను తప్పించేందుకు మద్దతు పలికారని గుర్తు చేశారు.కేంద్ర మాజీ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే మరో అడుగు ముందుకేసి నితీశ్ కుమార్‌ను ఉపప్రధాని చేయాలని సూచించారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ధన్‌ఖడ్ రాజీనామాలో బీజేపీ కుట్ర ఉందని తేలిందని వ్యాఖ్యానించారు. నితీశ్ కుమార్‌కు ఉప రాష్ట్రపతి వంటి అప్రధాన్య పోస్టు ఇచ్చి తప్పించాలని చూస్తోందని ఆరోపించారు.అయితే, ఈ ఆరోపణలను బీహార్ రాష్ట్ర మంత్రి శ్రవణ్ కుమార్ తోసిపుచ్చారు. నితీశ్ కుమార్ బీహార్‌ను వీడబోరని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమిని విజయబాటలో నడిపించి బీహార్ ప్రజలకు సేవ చేస్తారని అన్నారు. నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు.

# డిండి - దేవరకొండ రోడ్డు మార్గం- ఆగమాగం

**- గుంతల మయంగా మారడంతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు, వాహనాదారులు.**
**- పట్టించుకునే వారే కరువయ్యారని ప్రజల ఆగ్రహం**
**- రోడ్డు దుస్థితి గాలికి వదిలేసిన ఆర్ అండ్ బి అధికారులు.**

డిండి జులై 22 నిజంచెపుతాం :డిండి మండల కేంద్రము నుండి దేవరకొండకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలు ఏర్పడి రోజు రోజుకు ఇబ్బదులకు గురివుతున్నటువంటి ప్రయాణికులు ఇట్టి రోడ్డుపై ప్రయాణము చెయ్యాలంటే గుంతల రోడ్డు మీద ప్రయాణం కత్తి మీద సాములా మారింది ఈ రోడ్డు గురించి పట్టించుకునే వారు లేక వాహనాదారులు పట్టపగలే చుక్కలు చూస్తున్నారు రోడ్ అంతా గుంతల మయంగా మారడంతో ఇబ్బందులు పడుతున్నారు ఈ మార్గంలో రోజుకు వందల వాహనాలు రాకపోకలు సాధిస్తుంటాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ రోడ్డు ఇంత అధ్వానంగా మారినా స్థానిక నాయకులకు అధికారులకు కనిపించకపోవడం శోచనీయం నిత్యం ప్రమాదాలు జరుగుతున్నపట్టించుకోకపోవడం సరికాదన్నారు ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు మొద్దు నిద్ర వీడాలన్నారు ఈ మార్గాన్ని త్వరితగతిన బాగు చేయాలనివాహనాదారులు కోరుతున్నారు.





# దాశరథి కృష్ణమాచార్య జయంతి ముగింపు కార్యక్రమం

వలిగొండ జూలై 22 (నిజం చెపుతాం) మండలంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాలలో దాశరథి కృష్ణమాచార్య జయంతి ముగింపు ఉత్సవాలని పురస్కరించుకొని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ప్రిన్సిపల్ జహీర్ ఉన్నీసా బేగం కృష్ణమాచార్య గురించి చక్కగా వివరించగా కార్యక్రమాన్ని తెలుగు ఉపాధ్యాయులు బి కృష్ణ, ఎండి గౌస్ లు నిర్వహించారు. దాశరథి కృష్ణమాచార్య గురించి తెలుగు ఉపాధ్యాయిని పద్మ చక్కగా పాట పాడి అలరించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని దాశరథి రచనల గురించి ఉపన్యసించారు. ఉపాధ్యాయినీలు హేమలత, జహీర్ ఉన్నిసా లు దాశరథి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని



ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చౌటుప్పల్ మండలానికి త్రాగు, సాగునీరు అందించాలి

**- ఎంమ్మెల్సి నెలికంటి సత్యం**

చౌటుప్పల్,జులై22(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలానికి త్రాగు సాగునీరు అందించే ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేసి మండల ప్రజలకు త్రాగు,సాగు నీరు అందించాలని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు.మంగళవారం చౌటుప్పల్ స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. హైదరాబాదుకు అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీలో త్రాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని,మిషన్ భగీరథ పథకంలో భాగంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో పైలాన్ ఏర్పాటుచేసినా మండలంలోని పైప్ లైన్ వేయలేదన్నారు.2011 సంవత్సరం చౌటుప్పల్ లో ఉన్న 30 వేల జనాభాను దృష్టిలో పెట్టుకొని,అప్పుడు నీటి కేటాయింపు చేశారని,ఇప్పుడు చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఒక లక్ష జనాభా ఉందని ఈ జనాభా ప్రకారం నీటిని సరఫరా చేయాలని కోరారు.అదేవిధంగా చౌటుప్పల్ మండలంలో పిలాయిపల్లి కాలువ ద్వారా కొన్ని గ్రామాలకు సాగునీరు అందుతున్న లక్కారం,తంగడివల్లి,మల్కాపురం,డి.నాగారం,పీవల్ పహాడ్,కైతాపురం. చెరువులకు నీరు మళ్ళించే డిండి ప్రాజెక్టు



వెంటనే పూర్తి చేసి,ఈ చెరువులను కృష్ణా జలాలతో నింపాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య,సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,పగిళ్ల మోహన్ రెడ్డి,ఉడుత రామలింగం,బద్దుల సుధాకర్,రొండి నరసింహ,కొండూరు వెంకటేష్,నీలం బిక్షపతి,దాసరి అంజయ్య,కాకి పాండు,బోయ మంకులు,దాసరి కృష్ణ,దాసరి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలి

**- ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను వెంటనే చెల్లించాలి**
**- రెండో దశ ఇండ్లను ఎంపిక చేయాలి-**
**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా**

చౌటుప్పల్,జులై22(నిజం చెపుతాం):కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారంటీలను అమలు చేయాలని మరియురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న పేదలకు సకాలంలో బిల్లులు రాక అప్పుల పాలవుతున్నారని, వెంటనే బిల్లులను చెల్లించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగీరు కిష్టయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఎండి పాషా పాల్గొని మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గులు పోసే కాడ, బునియాది,గోడలు పూర్తి చేసే కాడ ఉన్న తొందర బిల్లులు చెల్లించే కాడ మాత్రం లేదని,ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు.నాలుగు స్లాబుల ప్రకారం రావలసిన బిల్లులు రాకపోవడంతో ప్రభుత్వం పై అపనమ్మకం ఏర్పడుతుందని అన్నారు.రెండో దశలో ఎంపిక చేయాల్సిన ఇండ్లను వెంటనే ఎంపిక చేయాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామం చొప్పున పైలట్ గ్రామాలుగా ఎంపిక చేసిన వారికి అన్ని బిల్లులు చెల్లించి,వీరికి



మాత్రం ప్రభుత్వం చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు.ఇప్పటికప్పుడు బిల్లులు చెల్లించకపోతే లబ్ధిదారులతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేయాల్సి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మండల కార్యదర్శి వర్గం సభ్యులు చీరిక సంజీవరెడ్డి,తడక మోహన్,బొజ్జ బాలయ్య,చింతల సుదర్శన్,బోయ యాదయ్య,మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, ఆదిమూలం నందీశ్వర్,పొట్ట శ్రీనివాస్,పల్లె మధు కృష్ణ,బోదాస్ వెంకటేష్,జక్కిడి దేవేందర్ రెడ్డి,మీసాల శీను,ఎలమంచిలి సంజీవ,కొంతం సుశీల,రొడ్డ సోని,చెరుకు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తాటి ఈత చెట్లు నాటుతున్న ఎక్సైజ్ సిబ్బంది

రామన్నపేట జూలై 22 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామములో తాటి, ఈత చెట్లు నాటుతున్న రామన్నపేట మండల ఎక్సైజ్ సిబ్బంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కునూరు మల్లేశం, గీత కార్మికులు, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ అచ్చుతానందన్ మృతి తీరని లోటు

తుర్కపల్లి, జులై 22(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయం లో కామ్రేడ్ అచ్యుతానందన్ మృతికి సంతాపం తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించరు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వి ఎస్ అచ్యుతానందన్ కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యుత్తమ నాయకుడు అని,కేరళ తో పాటు వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ పోరాటాలకు నాయకత్వం వహించిన సమర్థుడైన నాయకుడని తాను పని ప్రారంభించిన అశ్విన్వాల్ కంపెనీలో కొబ్బరి కార్మికులను సంఘటితం చేయడం ద్వారా ఆయన తొలిసారిగా ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో పోరాటాలు నడిపి కార్మికులకు అండగా నిలబడ్డారని అన్నారు.భూస్వాములచే దారుణమైన దోపిడికి గురవుతున్న కొట్టనాడులోని వ్యవసాయ కార్మికులతో కలిసి పని వారి హక్కుల కొరకు నిలబడ్డారని అన్నారు.కేరళ అసెంబ్లీకి 7 పర్యాయాలు ఎన్నికయ్యారని రెండు పర్యాయాలు ప్రతిపక్ష నాయకుడిగా పని చేశారని 2006 నుండి 2011 వరకు ముఖ్యమంత్రిగా పని చేశారని, ముఖ్యమంత్రి ఆయన పదవీకాలం అంతా శ్రామికులు పేదల సంక్షేమం కోసమే పని చేశారని ఆయన జీవితకాలం అంతా కార్మికులు వ్యవసాయ కూలీలు కొరకు సామాజిక సమస్యల పరిష్కారం కోసమే అనేక ఉద్యమాల కు నాయకత్వం వహించిన గొప్ప నాయకుడని అని అన్నారు.వారి మరణం ప్రజా ఉద్యమాలకు



సిపిఎం పార్టీకి తీరని లోటు అని వారి మృతికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య,సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం,సిపిఎం నాయకులు బరిగే రాములు, సిఐటియు నాయకులు సోమల్ల గణేష్, జ్వాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న భరోసా,భద్రత, పొదుపు,రుణమాఫీ పథకాలకు పై అవగాహన సదస్సు





చౌటుప్పల్,జులై22(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు అమలు చేస్తున్న నేతన్న భరోసా,నేతన్న భద్రత,నేతన్న పొదుపు మరియు రుణమాఫీ పథకాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేనేత మరియు జౌళి శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు శైలజ రామయర్ ఐ.ఏ.ఎస్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, తెలంగాణ ప్రభుత్వం,చేనేత జౌళి మరియు హస్తకళల శాఖ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు నేతన్న భరోసా పథకం యొక్క విధివిధానాలపై మాట్లాడుతూ.. చేనేత కార్మికుడు సంవత్సర కాలంలో కనిష్టంగా నాలుగు వార్పులు అనగా 28 చీరలు నేసి వాటిపై తెలంగాణ హ్యాండ్లూమ్ లేబుల్ ను అంటించి,సహాయ సంచాలకులు గారి కార్యాలయానికి తెలియజేసినట్లయితే ప్రతి చేనేత కార్మికుడికి 18 వేల రూపాయలు మరియు వారి అనుబంధ కార్మికులకు 6 వేల రూపాయల చొప్పున వారికి ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా రుణమాఫీ గురించి,నేతన్న భద్రత గురించి అవగాహన సదస్సులో క్లుప్తంగా వివరించారు.ఈ అవగాహన సదస్సుకు చేనేత జౌళి శాఖ అదనపు సంచాలకులు బి.శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త సంచాలకులు బి.ఇందుమతి,రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి. పద్మ,యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ సంచాలకులు ఎ.శ్రీనివాస్,నల్లగొండ జిల్లా సహాయ సంచాలకులు ఎస్. ద్వారక మరియు ఆ శాఖ డివోలు,ఎ.డి.ఓ లు,ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...



రామన్నపేట జూలై 22 (నిజం చెపుతాం) మండల కేంద్రంలో మంగళవారం జరిగిన రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అఖిలపక్ష సమావేశానికి పోతరాజు శంకరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హాజరైన గౌరవ అధ్యక్షులు రెబ్బసు రాములు, అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని, అడ్డంకులు రావడం సహజమని, ఆశయం గొప్పదైనప్పుడు ఎలాంటి అడ్డంకులు ఆపలేవని, నియోజకవర్గాన్ని సాధించాలనే ఆకాంక్ష, ఆశయమే ముఖ్యంగా పోరాటాన్ని సాగిస్తామని తెలియజేసారు. ఈ సందర్భంగా రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం అఖిలపక్షాల ఆధ్వర్యాన ఏకగ్రీవంగా ఏర్పడిన కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా నకిరెకంటి మొఘలయ్య, రెబ్బసు రాములు, అధ్యక్షులుగా బొడ్డుపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శులుగా కంభంపాటి శ్రీనివాస్ గౌడ్, బండ మధుకర్ రెడ్డి, గౌరవ సలహాదారులు వీరమల్ల రామనర్సింహ గౌడ్, పరిటాల రవి గౌడ్, పోతరాజు శంకరయ్య, గంగాపురం యాదయ్య, ఉపాధ్యాక్షులుగా తాటిపాముల కృష్ణ గౌడ్, కూనూరు కృష్ణ గౌడ్, యండీ.ఫజల్, బందెల అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్లు గా ఎస్కే చాంద్, ఎర్ర రమేష్ గౌడ్, యాదాసు లక్ష్మణ్, వరికల్లు గోపాల్, సహాయ కార్యదర్శులుగా బత్తుల సత్తయ్య, జినుకల నాగరాజు, శ్రీరామోజు నర్సింహ్మా చారి, ఏలూరి రవి, గడ్డం యాదగిరి, ప్రచార కార్యదర్శులుగా జెట్టి శివప్రసాద్, నకిరెకంటి గణేష్, వీరమల్ల ముత్తయ్య, సోషల్ మీడియా ఇన్ చార్జ్ గా నోముల శంకర్, ప్రత్యేక ఆహ్వానితులుగా ముక్కాంల దుర్గయ్య, బొక్క మాధవరెడ్డి, కోశాధికారులుగా బొడ్డు శంకరయ్య, నల్లా వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పెండెం రవీందర్, బొడ్డుపల్లి కాడయ్య, సిల్వేరు తిరుమలేశ్, సిల్వేరు సంజీవ, దండుగుల రాములు, మేడి మల్లేష్, మిర్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**- వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు**



ఆలేరు జూలై 22 (నిజం చెపుతాం)తెలంగాణలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు పీ.డి.ఎస్.యు.,ఎస్.ఎఫ్.ఐ., ఏ.ఐ.ఎస్.ఎఫ్ ల ఆధ్వర్యంలో జూలై 23న రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ కు పిలుపు నిచ్చాయి.పీ.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ రెవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతుండగా,ఇప్పటికీ విద్యారంగంపై సమీక్ష లేదు,ప్రభుత్వ కళాశాలలు, వసతిగృహాలు కనీస సౌకర్యాల్లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.కార్పొరేట్ విద్యకు మద్దతు ఇస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్నారు.బంద్ విజయవంతానికి అన్ని విద్యార్థి సంఘాలు,విద్యార్థులు,యువత అందరూ పాల్గొనాలని కోరారు.వా

# ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా యుద్ధ ప్రాతిపదికన ప్రకటించాలి





ఆలేరు జూలై 22 (నిజం చెపుతాం) ఆలేరు ని తక్షణమే రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్థానిక స్టేట్ బ్యాంక్ ఎదురుగా బహిరంగ సభ నిర్వహించబడింది. ఈ సభలో ప్రజా నాయకులు,వామపక్ష పార్టీలు,సంఘపరిషత్ లు,కళాకారులు,రైతు సంఘాలు,పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం,సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,సీపీఎం జిల్లా సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ లు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వకాలం నుంచీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఆలేరు ప్రజలకు రెవెన్యూ డివిజన్ హామీ ఇచ్చినదే తప్ప అమలు చేసిన ప్రభుత్వం లేదనీ ఇది పూర్తిగా ఆలేరు ప్రజల్ని మోసం చేసినట్లే అని హితవు పలికారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోంది.ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు లేకుండా అభివృద్ధి జరగదని స్పష్టం చేశారు.తక్షణమే ప్రకటించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తాం అని హెచ్చరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రెవెన్యూ డివిజన్‌లు ఏర్పాటు చేసినా ఆలేరు ను విస్మరించింది.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆలేరు రెవెన్యూ డివిజన్ సమస్యను విస్మరిస్తోంది.అసెంబ్లీ సమావేశాల అవసరం లేకుండానే ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయవచ్చని గుర్తు చేశారు.ఆలేరు డివిజన్ వస్తే అభివృద్ధికి దారితీస్తుంది ఢీలిమిటేషన్ వాదనలకు చెక్ పడుతుంది.అంతకు ముందు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో రైల్వే గేట్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.బిక్షపతి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీను,రైతు సంఘం నాయకులు మంగ నర్సింహులు,సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకుడు కెమిడి ఉప్పలయ్య,పంగ రవి,కల్లెపు అడివయ్య,బి.కుమార్,గడ్డం నాగరాజు,చిరబోయిన కొమురయ్య,బొమ్మకంటి బాలరాజు,వస్పరి శంకరయ్య,ఎండి.సలీం,మొరిగాడి రమేష్,నమిలే అంజిబాబు,చొల్లేటి ప్రకాష్,బేతి కృష్ణహరి,మామిడాల బాలమల్లేష్,అశోక్,అంజయ్య,పెరపు రాములు,తోట మల్లయ్య,పి.మాధవరెడ్డి,బైరి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# జియో ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి నేతన్న భరోసా,లక్ష రుణమాఫి ఏలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలి

**- గంజి మురళీధర్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలి**



చౌటుప్పల్,జులై22(నిజం చెపుతాం):ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా లక్ష రుణమాఫి,జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి ఏలాంటి షరతులు లేకుండా అందించాలని,తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున నేతన్న భరోసా, చేనేత రుణమాఫి పథకాల అమలుకై చౌటుప్పల్ లో నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరైన ప్రిన్సిపాల్ సెక్రెటరీ,చేనేత కమిషనర్ శైలజ రామయ్యర్ కు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరారు.నేసిన బట్టలను టెస్కో ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేశారు.చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి, కార్మికులకు పనికల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని,ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా,చేనేత రుణమాఫి ఏలాంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేసి,జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా,జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు,రాష్ట్ర కమిటీ సభ్యులు ముషం నరహరి,వర్కాల చంద్రశేఖర్,గణేష్,కర్నాటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



నాగారం జులై 22.నిజం చెపుతాం నాగారం మండల కేంద్రంలోని నాగారం బంగ్లా చౌరస్తాలో బుధవారం ఉదయం 9 గంటలకు లయన్స్ క్లబ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వారి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మంగళవారం సమాచార హక్కు వికాస సమితి జిల్లా అధ్యక్షులు గుంత కండ్ల ముకుందా రెడ్డి తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఇట్టి ఉచిత వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





మోటకొండూరు: జూలై 22(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మోటకొండూరు మండల పరిధి గ్రామాలలో మంగళవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మోటకొండూరు మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో సిసిరోడ్డు శంకుస్థాపన,ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ కదిరేని గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో,ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన,చాడ గ్రామంలో బీసీ కమ్యూనిటీ హల్,స్కూల్ భవనాన్ని,చామాపూర్ గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చేసి పలువురికి ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేశారు. తెర్యాల గ్రామంలో సిసిరోడ్లు,వాటర్ ప్లాంట్ ని,పెద్ద బావి,చాకంపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ,అంగన్వాడీ భవనం శంకుస్థాపన, అమ్మానబోలు గ్రామంలో అంగన్వాడీ భవనం శంకుస్థాపన చేశారు.ఇక్కుర్తి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు,అండర్ డ్రైనేజీ పనులకు,పాఠశాల ప్రహారి గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మధు, డైరెక్టర్స్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేల్లంల సంజీవరెడ్డి,కొంత మోహన్ రెడ్డి, ముత్తిరెడ్డిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలగంగాధర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం,ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల ఆమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం





**- ప్రజలు మళ్ళీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు.. ఒంటెద్దు నరసింహారెడ్డి**

పాలకవీడు జూలై 22( నిజం చెబుతాం) న్యూస్ మండలంలోని జాన్ పహాడ్ గ్రామం లో బీ ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి అధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల పై హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సంద్భంగా ఒంటెద్దు నరసింహారెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని తీవ్ర విమర్శ చేశారు .గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఎన్నికలప్పుడు మాత్రమే కాంగ్రెస్ పార్టీ కి స్కీములు గుర్తొస్తాయని ఎద్దేవా చేశారు..స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి బి ఆర్ ఎస్ పార్టీ నుండి పోటీ చెయ్యడానికి చాలామంది నాయకులు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు .బీ సీ రిజర్వేషన్ అంటూ బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని వివరించారు .బీసీలకు బీఆర్ఎస్ తోనే న్యాయం రుగుతుందనివెల్లడించారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టి.వెంకటరెడ్డి,పసుపులేటి సైదులు, రామారావు,లక్ష్మీనారాయణ, మహబూబ్ అలీ, రాజశేఖర్,సిద్ధు , ముఖ్య కార్యక్తలు పాల్గొన్నారు.

# శ్రీ గురుకులంలో ఘనంగా బోనాలు



హుజూర్ నగర్ జూలై 22నిజం చెబుతా న్యూస్ స్థానిక శ్రీ గురుకులం పాఠశాలలో ఆషాడ మాస బోనాల లో భాగంగా "శ్రీ గురుకులం బోనాలు " నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు మనరాష్ట్రంలో రైతాంగానికి మేలుజరగాలని ఎక్కువ వానలు కురిసి పంటలు బాగాపండాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనుముల ప్రియాంక విద్యార్థిని , విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాల కు ప్రతీకలని అందువల్ల మనం పండుగలను జరుపుకోవడం ఏంతో అవసరమని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

# హుజుర్ నగర్ మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



హుజూర్ నగర్ జులై 22 నిజం చెపుతాం న్యూస్ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం కోసం కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయటం జరిగింది. హుజూర్నగర్ పట్టణం లోని మేళ్లచెరువు రోడ్డు శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్ లో హుజుర్ నగర్ మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఒంటెద్దు నర్సింహారెడ్డి విచ్చేసి, కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ వాళ్లు రాబోయే రోజుల్లో మీ ఇంటి దగ్గరికి ఓటు వెయ్యండి అని అడగడానికి, వచ్చినప్పుడు ఎలక్షన్ లో మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు నెరవేర్చారా మాకు మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాత ఓట్లు అడగండి అని నిలదీయండి మీకు ఎందుకు ఓటు వేయాలని అడగండి అన్నారు.100 రోజులలో మీరిచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను నెరవేర్చారా ఓటు ఎలా అడుగుతున్నారని నిలదీయండి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తనన్న మహాలక్ష్మి పథకం కింద 2,500/- రూపాయలు ఇచ్చారా..? అని అడగండి అన్నారు.రైతు భరోసా కింద ఇస్తన్న 15,000/- రైతు కూలీలకు ఇస్తానన్న 12000 రూపాయలు ఇచ్చారా? అని అడగండి. మీరు గృహ జ్యోతి పథకం కింద ఇస్తనన్న 5 లక్షల రూపాయలు ఇచ్చారా.. అని అడగండి.మీరు మాకు ఇస్తనన్న ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారా.? మీరు మాకు ఇస్తన్న యువ వికాసం కింద విద్యార్థిని, విద్యార్థులకు 50,000,00 లక్షల రూపాయలు ఇచ్చారా అని నిలదీయండి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే (అవ్వ తాతలకు) ఇంట్లో ఇద్దరు వృద్ధులకు ఇస్తానన్న చేయూత పథకం 4000 రూపాయలు ఇచ్చారా అని అడగండి.మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలే కాకావచ్చిన కాంగ్రెస్ నాయకులను గట్టిగా నిలదీయాలని చెప్పారు.పెళ్లయిన ఆడపిల్లలకు తులం బంగారం అంటివి ఎక్కడ ఇచ్చారని అడగండి అన్నారు ఆడపిల్లలకు స్కూటీలు అంటివి అవి ఎక్కడ అని అడగండి అన్నారు. మీరు ఇచ్చిన గ్యారంటీలు, హామీలను నెరవేర్చలేని అసమర్థ ప్రభుత్వానికి ఓటు ఎందుకు వేయాలి అని ప్రశ్నించండి అన్నారు.మీరు ఇచ్చిన హామీల నెరవేర్చమని అంటే మీ ముఖ్యమంత్రి రోజు ఒక మాట చెబుతూ పబ్బం గడుపుకుంటూ పోతున్నారు తప్ప, ఏ ఒక్క హామీ నెరవేర్చడం లేదు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఇప్పటికే మేము 20 నెలల నుంచి మోసపోయొచ్చా%శీ% ఇకనుంచి మేము మోసపోదల్చుకోలేదని చెప్పండి అన్నారుఈ కార్యక్రమంలో హుజుర్ నగర్ మాజీ జెడ్పిటిసి డాక్టర్.కొప్పుల సైదిరెడ్డి సీనియర్ నాయకులు కే.ఎల్.ఎన్.రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్, అబ్దుల్ నబీ, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి,హుజూర్నగర్ యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య,సీతారాంపురం మాజీ సర్పంచ్ సైదేశ్వర రావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు తోట బిక్షం, మరియు మండల ముఖ్య నాయకులు మండల అనుబంధ సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు కీత దనమూర్తి సుజాత అంజిరెడ్డి, షేక్ అలీ గల్ల సైదులు, రమ్య నాగరాజు,మాజీ ఎంపిటీసీ చీకురు రాజారావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె.హుస్సేన్ మియా, భాస్కర్ రెడ్డి బ్రహ్మారెడ్డి, సైదులు, కామిశెట్టి వెంకటేశ్వర్లునాగిరెడ్డి శ్రీను సీనియర్ నాయకులు మల్లెపల్లి నరసింహారావు, వెంకటేశ్వర్లు, చీకురు నారాయణ, మరియు వివిధ హోదాల్లో ఉన్న మండల నాయకులు, కార్యకర్తలు మహిళా మణులు అన్ని విభాగాల సభ్యులు,నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు స్థావరం పై దాడులు



తలమడుగు జులై 22 ( నిజం చెపుతాం న్యూస్): తలమడుగు మండలం లో కల్తీ కల్లు స్టావరాల పై ఎక్సైజ్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు ఈ తనిఖీ లో సుంకిడి గ్రామానికి చెందిన ముత్యం పేట్ బాబా గౌడ్ వద్ద 40 లీటర్ల అనదికార తెల్ల కల్లు ను విక్రాయిస్తుండగా పట్టుకొని జైలు కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ రెండ్ల విజేందర్ తెలిపారు నిందితుడు గతం లో కూడా ఇదే తరహాలో అనదికార కల్లు విక్రాయిస్తూ పట్టుబడడం జరిగిందని నిందితుడు మీద కేస్ నమోదు చేసినట్లు వారు తెలిపారు కల్తీ కల్లు తయారు చెయ్యకుండా అమ్మకుండా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది అని ఎవరైనా క్లోరల్ హైడ్రెట్ ఇతర హానికర రాసాయానల తో కల్తీ కల్లు తయారు చేసిన అమ్మిన వారిపై కేస్ నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని కల్తీ కల్లు గురించి తెలిస్తే తమకు సమాచారం అందించాలని అన్నారు ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అక్బర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# గోరింటాకు వేడుక...





తలమడుగు జులై 22 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : ఆషాడం అనేది ఆది అనే సంస్కృత నుంచి వచ్చింది ఆది అంటే శక్తి అని అర్థం ఆషాడ మాసంలో దేవతల్ని పూజిస్తే ఎంతో మంచి ఫలితం ఉంటుంది అని ఈ మాసంలో చేసే వ్రతాలకు, పూజలకు ఎంతో శుభ ఫలితాన్ని పొందవచ్చు అని భక్తుల నమ్మకం ఆషాడ మాసం పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రము లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర ఆలయంలో మహిళలు గోరింటాకు సంబరాలు నిర్వహించారు ఒకరి చేతులకు ఒకరు గోరింటాకు పెట్టుకొని ఎర్రగా పండిన చేతులను చూసి మురిసిపోయారు. నారీ లోకానికి ఆషాఢ మాసం అత్యంత ప్రియమైనది ఈ సందర్భంగా అతివలు గోరింటాకు వేడుకను సామూహికంగా కనుల పండువగా జరుపుకున్నారు. వైవిధ్య భరితమైన డిజైన్లతో చేతులను అలంకరించుకుని మురిసిపోయారు.ఈ సందర్భంగా మహిళలు అందరికీ పండుగ వాతావరణం లో గోరింటాకు పెట్టుకున్నారు గోరింటాకు చర్మ వ్యాధుల నుంచి రక్షిస్తుందని ఒంట్లోని వేడిని తగ్గిస్తుందని గోరింటాకు అనేది సాంప్రదాయకంగా సౌందర్య సాధనంగా అలాగే ఆరోగ్యపరంగా అనేక ఉపయోగాలు కలిగి ఉందని ఆషాడ మాసం లో గోరింటాకు అలంకరణ తెలుగు వారి సంప్రదాయమని పలువురు మహిళలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సురేఖ ఉదయ సునీత రెడ్డి నందిని నవీన తదితరులు పాల్గొన్నారు

# ఆత్మ రక్షణ కోసం కరాటే శిక్షణ..

**- అమ్మాయిలు స్వీయ రక్షణ కలిగి ఉండాలి**
**- కరాటే ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయి**
**- " జ్వాలా " పేరుతో అమ్మాయిలకు కరాటే శిక్షణ తరగతులు**
**- ఎస్పీ ఆదేశాల మేరకు ప్రారంభించిన ఎస్సై రాధిక**




తలమడుగు జులై 22 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : ముఖ్యంగా నేటి ప్రపంచంలో అమ్మాయి జీవితంలో స్వీయ రక్షణ మరియు రక్షణ ఒక ముఖ్యమైన అంశం అని స్వీయ రక్షణ మరియు రక్షణ ప్రమాదం నుండి తమను తాము రక్షించుకోవడమే కాకుండా వారి ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంచుతాయి అని తలమడుగు మండల ఎస్సై రాధిక అన్నారు మంగళవారం స్థానిక జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకుఆడపిల్లల సంరక్షణ కోసం ఆత్మ రక్షణ కోసం ఏర్పాటుచేసిన జ్వాలా కరాటే ప్రోగ్రాం ను ప్రారంభించారు ఎస్సై రాధికా మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు జ్వాలా పేరుతో పైలెట్ ప్రాజెక్టు గా తలమడుగు పాఠశాలలో 10 రోజుల పాటు ఈ ప్రోగామ్ ను నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు బాలికల్లో ఆత్మ స్థైర్యం పెంచేందుకు ఈ కరాటే శిక్షణను ప్రారంభించడం జరిగింది అని అమ్మాయిలపై దాడులు అత్యా చారాలు ఎదుర్కొనేందుకు బాలికల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ కోసం మంచి ట్రైనర్ తో కరాటేలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని రక్షణకు కరాటే రక్షణ కవచంగా నిలుస్తుంది ఆరోగ్యవంతమైన సమాజం కోసం కరాటే ఎంతగానో తోడ్పాటును అందజేస్తుంది ససమాజంలో అమ్మాయిలపై జరిగే అఘాత్యాలను రూపు మాపేందుకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతోంది. స్కూల్ స్థాయి నుంచే అ మ్మాయిలకు కరాటే మార్షల్ ఆర్ట్స్ అందించడం ద్వారా వారికి రక్షణ కవచంగా నిలుస్తోంది అని ఎదుటి వారిని నిర్భయంగా ఎదుర్కోవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎంఈఓ వెంకట్ రావ్ మరియు ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి రాజేందర్ చంద్రమ్మ వెంకటేశ్వర్ మురళీధర్ రాకేష్ రవీంద్రకుమార్ నగేష్ ఆటాల్లాఖాన్ స్వప్న నర్సయ్య శ్రీనివాస్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# కాలానుగుణ వ్యాధుల నియంత్రణపై అవగాహన ర్యాలీ



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 22 (నిజం చెపుతాం) కాలానుగుణ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత అంశాలపై మంగళవారం దిలావార్ పూర్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా వర్షాకాలం కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తత, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, తదితర అంశాలపై గ్రామస్థులకు అవగాహన కలిగేలా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిపిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజలంతా వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తల చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉంటూ, శుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో ఎంపీడీవో అరుణరాణి, ఎంపీఓ, మహిళా సంఘాలు, ఆశాలు, ఎఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నాటికీ భూసమస్యలు పరిష్కరించాలి





**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలి**
**- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

ఆదిలాబాద్ బ్యూరో జూలై 22 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజల భూసమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాదులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.[illegible] సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూసదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు.[illegible]రెవెన్యూ సదస్సులను వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, ఆగస్టు 15 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించాలన్నారు.[illegible]ందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని స్పష్టం చేశారు. ధరల నియంత్రణ కమిటీలు చురుగ్గా పనిచేసేలా చూడాలని, ఇసుక, స్టీల్, సిమెంట్ సరఫరాలో ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.[illegible]తులెవరికి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా ఇతర ఎరువుల కొరత రాకుండా చూడాలని తెలిపారు. లబ్ధిదారుల[illegible]బితాతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలని మంత్రి ఆదేశించారు. అనంతరం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమాన్ని త్వరితగతిన ముగించాలని అన్నారు. నిర్దేశించిన మొక్కల ను ఖచ్చితంగా నాటాలని అన్నారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మాహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణ విజయవంతంగా కొనసాగుతుందని, ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలు ప్రయాణించిన సందర్బంగా 97 డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టానున్నామని తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లలో నాణ్యమైన ఆహార పంపిణీ, వారంలో ఒకరోజు అధికారులు బస చేయాలని సూచించారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్షిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి గ్రౌండింగ్ చేపట్టిన వారు, ఇంటి నిర్మాణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో వేగం పెంచాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పి సీఈవో గోవింద్, డీఈఓ పి. రామారావు, డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, అంబాజీ శ్రీనివాస్, మోహన్ సింగ్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, హౌసింగ్ పిడి రాజేశ్వర్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ ను కలసిన నేతలు



తలమడుగు జులై 22 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండల ఎంపీడీఓ శేకర్ ను బారస యువ నాయకుడు పిడుగు అభిరామ్ రెడ్డి మరియు ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మనిటరింగ్ జిల్లా కమిటీ సభ్యుడు శశికాంత్ మంగళవారం వారి కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు ఈ సందర్బంగా పలు అంశాల మీద ఇరువురు చర్చించారు గ్రామాల్లో ఎస్సి ఎస్టీ లకు వారి హక్కుల కోసం పాటు పడేలని అవసరం అయినా విధంగా సహాయ పడాలని అలాగే సభలు సమావేశాలు నిర్వహించాలని ఎంపీడీఓ ను కోరారు ఈ కార్యక్రమం లో నవీన్ రెడ్డి అసం రవి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సోన్ మండలం జాఫ్రాపూర్ గ్రామంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం అవగాహన కార్యక్రమం.



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 22 (నిజం చెపుతాం)మంగళవారం సోన్ మండలం జాఫ్రాపూర్ గ్రామంలో ప్రజలకు ఎన్డీఆర్ఎఫ్ బృందం ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ పై అవగాహన కల్పించారు. కమాండెంట్ అమర్ ప్రతాప్ సింగ్ నేతృత్వంలోని బృందం అకాల వర్షాలు సంభవించినపుడు, ఇతర ప్రమాదాలు, విపత్కర సమయాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, ప్రాణ రక్షణ, తదితర అంశాలపై మాక్ డ్రిల్ రూపంలో అవగాహన కల్పించారు. అనంతరం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సోన్ ఎంపిడివో, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐ, గ్రామస్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.న కార్యక్రమం.

# బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పన.



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 22 (నిజం చెపుతాం)మంగళవారం నిర్మల్ గ్రామీణ మండలం రత్నపూర్ కాండ్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్డిఎం మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను అర్థం చేసుకోవడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పొదుపు, తదితర బ్యాంకింగ్ కార్యకలాపాలు అన్ని ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించినవేనని అన్నారు. బ్యాంకింగ్ కార్యకలాపాకు వినియోగించే వివిధ రకాల ఫారములను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కుటుంబాల నిత్యజీవితంలో అవసరమగు పంట, విద్య, గృహ, వాహన, తదితర రుణాల వివరాలను అర్థమయ్యేలా విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులకు పొదుపుపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్తు కోసం ఆర్థికంగా ఇప్పటి నుంచే స్థిరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలన్నారు. చిన్నచిన్న పొదుపులను అలవాటు చేసుకోవాలని సూచించారు. నేటి సాంకేతిక యుగంలో ఎన్నో ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు రుణాలు పొందుటలో కీలకపాత్ర వహించే సిబిల్ స్కోర్ విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 675 వ సంత్ నాందేవ్ మహారాజ్ వర్ధంతి



లోకేశ్వరం,జూలై 22 (నిజం చెపుతాం ) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో మంగళవారం సంత్ నాందేవ్ మహారాజ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ నాందేడ్ మహారాజ్ విష్ణు విష్ణుమూర్తి భక్తుడు, మరాఠీ వర్కారి సాంప్రదాయానికి సంబంధించిన కీలకమైన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డికొండ సాయినాథ్, వెన్నెవార్ శివ, వెన్ను సాయన్న ,ఒరగంటి ముత్యం, రాజు, ఎన్ను వారు గంగాధర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీకి గవర్నమెంట్ డాక్టర్లచే ఘన సన్మానం



కోదాడ, జులై 22( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ యూనియన్ కు కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీకి డాక్టర్ల ఘన సన్మానం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా మీద అభిమానంతో నా మీద గౌరవంతో నా మిత్రులు డాక్టర్లు ఈరోజు నన్ను సన్మానించడం చాలా సంతోషంగా ఉన్నదని.. రాబోవు రోజులలో ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు తీసుకుంటూ మీడియా మిత్రులకు.. నా శ్రేయోభిలాషులకు ఆదర్శంగా నిలుస్తానని.. అలాగే ముందుకు వెళ్తానని అన్నారు.

# గరిడేపల్లిలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం



గరిడేపల్లి జూలై 22 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజు ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమము మండల స్థానిక సంస్థల ఎన్నికల ఎన్నికల కార్యసాల, నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల ఎన్నికల ప్రభారిగా సి హెచ్ ఉమా మహేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజయ్యారు. వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల లో అత్యధిక స్థానాలలో గెలుపే ధ్యేయంగా ఎంపీటీసీ జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఇంచార్జీగా రామినేని కృష్ణయ్య, సంకలమద్ది సత్యనారాయణ నియమించటం జరిగినది. ఈ కార్యక్రమము లో సీనియర్ నాయకులు, పోలిశెట్టి అంజ్జయ్య, ఆకుల భిక్షము, జనిగల శ్రీను, అనంతు గురువయ్య గౌడ్, యడవల్లి చెంద్రశేకర్, వీర ప్రసాదు, నాగ సైదులు, కామ పాటి రాజు, బాటసారి, చిత్త లూరి సోమయ్య, రాజు నాయక్, నరేష్, జి బాలకృష్ణ, పి రాధా కృష్ణ, కుక్కడపూ లక్ష్మయ్య, కర్ణం చంద్రశేకర్, సుందరి రమేష్, కీత రమేష్, ఎం.వెంకటేశ్వర్లు, మొదలగు నాయకులు పాల్గొనడం జరిగినది.

# హాకీ క్రీడాకారిణిపై అత్యాచారం...

ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలో 15 ఏళ్ల టీనేజ్ హాకీ క్రీడాకారిణిపై కోచ్ లే సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన నివ్వెరపరుస్తోంది. ఈ కేసులో నలుగురు హాకీ కోచ్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దారుణం రూర్కెలాలోని సాయ్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) సెంటర్‌లో చోటుచేసుకుంది. బాధితురాలు గత రెండేళ్లుగా ఈ కేంద్రంలో శిక్షణ పొందుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జూలై 3వ తేదీ సాయంత్రం స్థానిక స్టేడియంలో కోచింగ్ సెషన్ ముగిసిన తర్వాత నలుగురు కోచ్ లు, ఆ క్రీడాకారిణిని ఒక లాడ్జికి తీసుకెళ్లారు. అక్కడ వారు తనపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించింది. ఈ విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలుంటాయని బెదిరించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది.జూలై 21 రాత్రి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. భువనేశ్వర్ డీసీపీ ప్రతీక్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు చర్యలు తీసుకుని నలుగురు శిక్షకులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని వివిధ సెక్షన్లతో పాటు సామూహిక అత్యాచారం, పోక్సో చట్టం సెక్షన్ 6 కింద కేసులు నమోదు చేశారు. సోమవారం కోర్టులో బాధితురాలి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ సంఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర కలకలం

# వేపల సింగారం గ్రామంలో పిచ్చికుక్కల సైర విహారం పట్టించుకోని అధికారులు

హుజూర్నగర్ మండలం జులై 21 నిజం చెప్పుతం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో ఈరోజు పిచ్చికుక్కల ఊర్లో తిరుగు తున్న మనుషులను కరుస్తుంది వివరాలు ఈరోజు వేపల సింగారం గ్రామంలో అంబేద్కర్ సెంటర్లో నందిగం వంశీ అనే వ్యక్తిని మరియు చడపంగు గోపమ్మను కరిసింది కావున గ్రామపంచాయతీ వారు ఊర్లో తిరుగుతున్న కుక్కలు ను త్వరగా చంపే విధంగా చూడగలరు ఎందుకు అనగా కుక్క కరిస్తే రాబిస్ వ్యాధితో మనసలు అలాగే చేస్తాడు కావున అధికారులు ఎంత తొందరగా మేల్కొని చంపితే అంత మంచిది ఒక మూడు రోజులు క్రితం మేళ్లచెరువు మండలం కందిమల్ల గ్రామ వాస్తవలు డెక్కం మధు అనే వ్యక్తి మరణించినాడు కావున గ్రామపంచాయతీ వారు త్వరగా నిర్ణయం తీసుకొని గ్రామంలో కుక్కలు లేకుండా చేయగలరని ప్రజలు వేడుకుంటున్నారు

# ఎరువులకు లింకులు అంటగడితే లైసెన్సులు రద్దు చేస్తా...

## - జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ వెల్లడి



జులై 22 నిజామాబాద్ జిల్లా (నిజం చెపుతాం )కోటగిరి ప్రతినిధి – అనవసరంగా రైతులకు ఎరువులతో పాటు లింకులు అంటగట్టే ప్రయత్నం చేస్తే లైసెన్సును రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ హెచ్చరించారు. మంగళవారం నాడు ఆయన కోటగిరి పొతంగల్ మండలంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫర్టిలైజర్ షాప్ ల యజమానులు రైతులకు అవసరమేరా ఎరువులను మాత్రమే ఇవ్వాలని అనవసరంగా లింకులను అంటగట్టొద్దని సూచించారు. జిల్లా వ్యాప్తిగా యూరియా అందుబాటులో ఉందని రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు. ఎవరైనా ప్రైవేట్ డీలర్స్ కావాలని కృత్రిమ కొరత సృష్టించిన ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మిన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట కోటగిరి, పోతంగల్ మండలాల వ్యవసాయ అధికారులు,ఏఈఓ తదితరులు ఉన్నారు.

# విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన వార్డెన్ కుమారుడు మరియు వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి





## - ఏబీవీపీ నారాయణఖేడ్ శాఖ డిమాండ్.

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 22(నిజం చెపుతాం)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణఖేడ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలికల బీసీ వసతి గృహమునందు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నాలుగో వార్డ్ మాజీ కౌన్సిలర్ రాజేష్ కుమార్, వార్డెన్ శారద పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనిల్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకుంటామనే సదుద్దేశంతో ఇక్కడికి వస్తే బాధ్యతారహితంగా వార్డెన్ ప్రవర్తిస్తూ తన విధులను సరిగా నిర్వహించిన కుండా ఉన్నందుకు వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. అలాగే ఇతర వ్యక్తులకు ప్రవేశం లేని వసతి గృహం లోకి అనుమతి లేకుండా ప్రవేశించి బాలికలతో అసభ్యంగా ప్రవర్తించిన స్థానిక నారాయణఖేడ్ నాలుగవ వార్డు మాజీ కౌన్సిలర్ రాజేష్ పై తగిన చర్యలు తీసుకొని జైలుకు పంపాలని డిమాండ్ చేస్తున్నాము. దీనికి బాధ్యత వహిస్తూ స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని అలాగే మళ్ళీ ఇలాంటి పరిస్థితులు రాకుండా చూసుకుంటామని విద్యార్థులకు హామీ ఇవ్వాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారిని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి శంకర్, నగర సంయుక్త కార్యదర్శి విజయ్, ఏబీవీపీ నాయకులు శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



పాలేరు, జూలై 22 ( నిజం చెపుతాం న్యూస్ ) నేలకొండపల్లి మండలంలోని గ్రామాలలో వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబలకు పొంగులేటి ఆర్థిక సహాయం పది వేల రూపాయలను తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి సూచనలతో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వారి కుటుంబలకు అందజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మామిడి వెంకన్న, యడవల్లి సైదులు, ఎనికె జానికిరామయ్య, నగేష్, సేవాదళ్ నాయకులు బచ్చలకూర నాగరాజు, యువజన నాయకులు జెరరిపోతుల అంజనీ, ఈవూరి శ్రీనివాసరెడ్డి, నరేష్, అంజయ్య, గోళ్ళ నాగేశ్వరావు, పిఎసిఎస్ చైర్మన్ బాలాజీ, ఏఎంసి డైరెక్టర్ సీత, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి ఆర్థిక సహాయం అందజేత



పాలేరు, జూలై 22 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన దుంపటి జయమ్మ మరియు గడుపూడి హనుమంతురావు కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సహకార మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులనుండి ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్, మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న, బొడ్డు బొందయ్య, బచ్చలకూర నాగరాజు, జెర్రిపోతుల అంజని, ఎడవల్లి నాగరాజు, ఎడవల్లి సైదులు, అంజయ్య, వెంకటేశ్వర్లు, కడియాల శ్రీనివాసరావు, గరిడేపల్లి రామారావు, లంజపల్లి వీరబాబు, బండారుపల్లి వెంకటేశ్వరరావు, షేక్ లాల్ మియ, పచ్చిపాల రవి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలను నుండి పట్టణ ప్రజలను రక్షించండి

**- 4 వేల కుక్కలు 40 వేలు కాకముందే చర్యలు తీసుకోండి**
**- గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించిన పట్టణ ప్రజలు**

భద్రాచలం జులై 22(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో ఉన్న సుమారు 4 వేల వీధి కుక్కల నుండి ప్రజలను రక్షించాలంటూ భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కి మంగళవారం పట్టణ ప్రజలు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... భద్రాచలం పట్టణంలోని ఏ వీధిలో చూసిన సుమారు 15 నుండి 20, 30 కుక్కలు సంచరిస్తూ రహదారి మీదుగా వచ్చిపోయే ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. మంగళవారం పట్టణంలోని ఓ విద్యార్థినిపై దాడి చేసి గాయపరిచాయి. సోమవారం



ఒక్కరోజే ఆరుగురు పై విధి కుక్కలు దాడి చేసిన ఘటన ప్రజలను భయాందోళనకు గురిచేస్తుంది. గడిచిన 30 రోజుల్లో సుమారు 170 మంది పై కుక్కలు దాడి చేసినట్లు తెలుస్తుంది. తక్షణమే వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు మొదలు పెట్టి, పిల్లలను, వృద్ధులను కాపాడాలని అన్నారు.

# తల్లాడ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నిక....

తల్లాడ జూలై 22 (నిజం చెప్తాం) ఈరోజు తల్లాడ మండలం తల్లాడ లో తల్లాడ ప్రెస్ క్లబ్ నూతనతల్లాడ మండలం ప్రెస్ క్లబ్ ఫ్రంట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గ ఎన్నిక సొసైటీ కార్యాలయంలో మంగళవారం జరిగింది ఈ సందర్భంగా కల్లాడ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గుడిపల్లి నారాయణ సాక్షి ప్రధాన కార్యదర్శిగా మోదుగు జయరాజ్ గౌరవ అధ్యక్షులుగా దిగ్విదేవర అజయ్ కుమార్ మరియు ముస్తఫా గౌరవ సలహాదారులుగా అప్పిరెడ్డి ప్రచార కోశాధికారి గొల్లమందల నాగబాబు ఇంకా చాలామంది మీడియా మిత్రులు పదవులు తీసుకోవడం జరిగింది అదేవిధంగా నిజం రిపోర్టర్ తెల్లూరి చిన్న ఏసు అద్దంకి ప్రసాద్ సురేష్ సైదా నాగబాబు యాకోబు ఇంకా చాలా మంది మీడియా మిత్రులు ఉన్నారు వీరందరి సమక్షంలో ఈ యొక్క ఎన్నిక జరిగినది అదేవిధంగా రాబోయే రోజుల్లో మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాలు ఇన్సూరెన్స్



మరియు అగ్రిగేషన్ కార్డులు వచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లే విధంగా కృషి చేస్తామని నూతన కమిటీ చెప్పడం జరిగినది మీడియా వారిని ప్రభుత్వం వారు కూడా గుర్తించే విధంగా మనం కూడా పనిచేయాలని చెప్పడం జరిగినది

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

భద్రాచలం జులై 22(నిజంచెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం వెంకటేశ్వర కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సతీమణి ప్రవీణ,రాష్ట్రప్రజలందరూఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారిని కోరుకున్నారు.అనంతరం స్వామి వారి కళ్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

జూలై 21 నిజం చెపుతాం న్యూస్ వైరా నియోజకవర్గంలోని కారేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఎర్రబోడు మాణిక్యారం దుబ్బ తండా గ్రామ పంచాయతీలకు చెందిన సుమారు 50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు వారిని ఉద్దేశించి మీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు చాలా సంతోషంగా ఉంది మీరంతా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా పనిచేస్తూ పేద ప్రజల అభివృద్ధి కోసం పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి పలాలు పేద ప్రజలకు అందేలా చూడాలని అన్నారు ఈ



సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం

**- పేదల కలలకి రూపమిచ్చే నాయకుడు భట్టి విక్రమార్క**

పాలేరు, జూలై 22 ( నిజం చెపుతాం న్యూస్ )మన తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం గర్వంగా చేపట్టిన ఇల్లు లేని నిరుపేదల కోసం సొంత ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేసే "ఇందిరమ్మ ఇల్లు" పథకం క్రింద, ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగు నింపుతున్న శుభదినం. ఈసందర్భంగా మంగళవారం ముదిగొండ గ్రామంలో కొంతమంది "ఇందిరమ్మ ఇల్లు" లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఐ.ఎన్.టి.యు.సి. ముదిగొండ మండల అధ్యక్షులు ఉసికల రమేష్, కాంగ్రెస్ పార్టీ ముదిగొండ గ్రామ శాఖ అధ్యక్షులుమందరపు ఉపేందర్ రావు పాల్గొని వారి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేశారు. ఈ




కార్యక్రమంలోఇందిరమ్మ కమిటీ సభ్యులుకొమ్ము నరసింహారావుబూరుగు శ్రీను,మల్లెల ఉపేందర్ లు పాల్గొని విజయవంతంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారికి పేరు పేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపినారు.

# గెస్ట్ ఫ్యాకల్టీకి ఈనెల 25న ఇంటర్వ్యూలు

భద్రాచలం జులై 22(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో ఖాళీగా ఉన్నటువంటి అతిధి అధ్యాపకుల పోస్టులకు ఈ నెల25వతేదీన(శుక్రవారం)ఉదయం10గంటలకుఇంటర్వ్యూలు నిర్వహించబడును అని, అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కొత్తగూడెం లో ఉన్నటువంటి శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు హాజరు కాగలరని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. పీహెచ్డీ/నెట్/సెట్ అర్హత కలిగి ఉన్నటువంటి వారికి ప్రాధాన్యత ఉంటుందని, అదేవిధంగా అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో ఓసి,బిసి వారికి పీజీలో 55 శాతం మార్కులతోనూ ఎస్సీ,ఎస్టీ వారు పీజిలో 50 శాతం మార్కులను కలిగి ఉన్న వారు మాత్రమే అర్హులని ఆమె తెలియజేశారు. ఇంటర్వ్యూలు కొత్తగూడెంలోని శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోనిర్వహించబడును.సబ్జెక్టుల వారీగా పోస్టులు ఖాళీలు ఇలా ఉన్నాయి. కెమిస్ట్రీ-01, డైరీ సైన్స్-




1,కామర్స్-01, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్-03, ఎకనామిక్స్-02, ఇంగ్లీష్-02, హిందీ-01, హిస్టరీ-01, ఫిజిక్స్-01, పొలిటికల్ సైన్స్-01, తెలుగు-01, జువాలజీ-01 మొత్తం 16 పోస్టులు ఉన్నాయి.

# సిపిఐ జిల్లా మహాసభ లను జయప్రదం చేయండి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్



జూలై 21 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ కోరారు మంగళవారం సిపిఐ మండల కార్యవర్గ సమావేశం యాస రోషయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా జులై 26,27 తేదీలు శ్రీ శ్రీ కళ్యాణ వేదిక అశ్వరావుపేట లో జరుగు సిపిఐ జిల్లా మహాసభలను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రనరేంద్ర కుమార్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావించింది వందేళ్ల సుధీర్ఘ పోరాటల చరిత్ర కలిగి ఈ దేశ నిర్మాణంలో బాధ్యతయుతమైనా పాత్రను సిపిఐ నిర్వహిస్తుంది భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన కోసం,సకల రంగాల్లో జిల్లా సమ్మిళిత అభివృద్ధి సాధన కోసం రానున్న మూడు సంవత్సరాల కార్యాచరణ నిమిత్తం 2025 జూలై 26 27 తేదీలలో అశ్వరావుపేట లోని శ్రీ శ్రీ వేదికలో సిపిఐ మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశం సీపీఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, ఎల్లంకి మధు,వల మల్ల సామేలు,పొన్న కంటి వెంకటేశ్వర్లు,కిలారి ముత్యాలు,సిరిపురపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ వి.ఎస్ అచ్చుతానందన్ జీవితం నేటి తరానికి ఆదర్శం

**- సిపిఎం టౌన్ కమిటీ ంఆధ్వర్యంలో సంతాప సభ.**

భద్రాచలం జిల్లా 22(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు యోధుడు అమర జీవి కామ్రేడ్ వి ఎస్ అచ్యుతానందన్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ అచ్యుతానందన్ సంతాప సభ జరిగింది. ముందుగా కామ్రేడ్ అచ్యుతానందన్ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, నాదెళ్ల లీలావతి సంయుక్తంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ అచ్యుతానందంన్ చిన్ననాటి నుండి కమ్యూనిస్టు ఉద్యమాలలో పాల్గొని అంచలంచలుగా ఎదిగారని గుర్తు చేశారు. పోరాటాల వారసత్వానికి అచ్చుతానందం ఒక అద్భుతమైన చిహ్నమని కేరళ చరిత్రలు ఆయన జీవితం ఒక ముఖ్యమైన అధ్యాయమని అన్నారు. కేరళలో వామపక్ష కూటమిని ముందుకు నడిపే దానిలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. కామ్రేడ్ అచ్యుతానందన్



గొప్ప పరిపాలన దక్షకుడని, ప్రజాసేవకుడని, ముఖ్యమంత్రిగా కేరళ ప్రజల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. సిపిఎం పార్టీ ఏర్పాటులో ఆయన కూడా ఉన్నారని అన్నారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు, ఉస్తేల జ్యోతి, ఎస్ భూపేంద్ర, అజయ్ కుమార్, రాఘవయ్య, కొలగాని రమేష్, కుంజ శ్రీనివాస్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన వైద్య శిబిరములు

పాలేరు, జులై 22 ( నిజం చెపుతాం న్యూస్ ) 22-7-2025న మంగళవారం జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో, ముదిగొండ ప్రాధమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి అంకం అరుణాదేవి ఆధ్వర్యం లో పంద్రగుపల్లి తండా, ధణ్యలగూడెం, మల్లన్నపాలెం గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ శిబిరాలలో గత 2 రోజులు గా వర్షలు కురుస్తున్న సందర్బంగా ప్రజలు అప్రమత్తం గా ఉండాలని వైద్యాధికారి అంకం అరుణాదేవి అన్నారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా జాగర్తలు తీసుకోవాలన్నారు.దోమల వ్యాప్తి నివారణకు ఇంట్లోని తలుపులు, కిటికీలు, దోమ తేరాలతో కప్పివేయాలని చూసించారు.దోమల ద్వారా వ్యాప్తి చెందే వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. తధానంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆరోగ్య మహిళా క్యాంపు పెట్టి మహిళల కు అన్ని రకాల థైరాయిడ్, విటమిన్ పరీక్షలు చేయడం జరిగింది. అనారోగ్యంతో ఉన్నవారిని వారి అవసరం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి కి 102 వాహనం లో పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ. మధుసూదనరావు, సూపర్ వైజర్ లత,ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, పి హెచ్ యన్ రాణి, ఏ యన్ మ్ లు కృష్ణమణి,రత్నకుమారి, పద్మావతి, నిలావతి, హేమలత,యమ్ యల్



ఎచ్ పి ప్రవీణ్ దేవేందర్,సంబంధిత ఆరోగ్య సిబ్బంది, ఆశాలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమస్యలు పరిష్కరించండి

**- రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్**
**- మంత్రులను కలిసిన ఎఐసిసి నాయకులు**

కల్లూరు జులై 22(నిజం న్యూస్)క్రైస్తవ సమస్యల పరిష్కారం కొరకై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ,సంక్షేమ దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ తన బృందంతో మెమొరాండం అందజేశారు. క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్,కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, బీసీసీ సర్టిఫికెట్ ఇవ్వాలని, నూతనంగా నిర్మించే చర్చలకు పర్మిషన్ ఇవ్వాలని, చర్చిలు నిర్మించుకొనుటకు ఆర్థిక సహాయం కొరకు పండ్ ఇవ్వాలని ఏఐసిసి నాయకులు వినతి పత్రంలో కోరారు.ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి క్రైస్తవ సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుపిసిఏ



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్ రాజు, ఎఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు,మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షుడు రెవరెండ్ ఎబినేజర్, ఎఐసిసి నాయకులు ఎం కేనడి రాజు,కే మేశక్ , కె రవి,జి జాన్, ఎం ఒనేసీము,యన్ సుందర్ రాజు పలువురు పాల్గొన్నారు.

# గురుకులాల్లో పురుష సిబ్బందిని తొలగించాలి

భద్రాచలం జిల్లా 22 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గురుకులాలలో పనిచేస్తున్న పురుష సిబ్బందిని తక్షణమే తొలగించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంజా రమాదేవి డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆర్ సీ ఓ కు ఆదివాసి మహిళా నాయకురాలు కంగాల రమణ కుమారితో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల కళాశాలలో పురుగుల అన్నం వండారనే వార్తలు రావడంతో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి సమస్య వెళ్లడంతో గిరిజన గురుకుల సమన్వయకర్తను విచారణ అధికారిగా నియమించారని, విచారణలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్ల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగా పురుగుల అన్నం వండి పెట్టడం జరిగిందని అధికారిణి విచారణలో నిర్ధారణ కావడం వలన గురుకులాల సెక్రటరీ సీతలక్ష్మి వాళ్లని సస్పెండ్ చేయడం జరిగిందని ఆమె అన్నారు. కళాశాలలో పనిచేస్తున్న కొంతమంది మగ సిబ్బంది చేస్తున్న రాజకీయాల కారణంగా అమాయక గిరిజన విద్యార్థులు అనేక విధాలుగా నష్టపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకునే పిల్లలతో గత రెండు రోజులుగా ధర్నాలు చేపిస్తున్న వారిని గుర్తించి పూర్తి స్థాయిలో విచారణజరిపి తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలు గురుకులాలలో మగ సిబ్బంది పనిచేయకూడదని ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాలను పట్టించుకోకుండా, జీ ఓ నెం1274 ను అమలు చేయకుండా దానికి



అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, గతంలో కూడా అనేకమార్లు ఇట్టి విషయంపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమైన కార్యక్రమం అన్నారు. తక్షణమే గురుకులాలలో పని చేస్తున్న మగ సిబ్బందిని తీసివేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మహిళా సిబ్బందిని నియమించాలని, వందలాది మంది నిరుద్యోగ మహిళ యువత ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే నోటిఫికేషన్ ఇచ్చి ఆ మహిళలతో పోస్టులను భర్తీ చేయాలని, లేకపోతే ముఖ్యమంత్రి దృష్టికి, కమిషనర్ కు, ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.

# కాంగ్రెస్ హయాములోనే అభివృద్ధి

### - తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నాగారం జులై 22. నిజం చెపుతాంగ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు.నాగారం మండలంలో మంగళవారం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఫణిగిరి గ్రామంలో 35లక్షల వ్యయంతో సీసీ రోడ్లు,పసునూరు గ్రామంలో 20 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ భవనం,నాగారం,మాచిరెడ్డి పల్లె గ్రామాలలో 12 లక్షల చొప్పున వ్యయంతో అంగన్వాడీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ప్రజా పాలనను అందిస్తున్నామని అన్నారు.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత విద్యుత్,ఉచిత బస్సు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అనంతరం పసునూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మాచిరెడ్డి పల్లెలో పలువురు కాంగ్రెస్ పార్టీలో కండువా కప్పి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ ఎల్సోజు



చామంతి,నాగారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య, పిఏసిఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్,మహిళా మండల సమాఖ్య అధ్యక్షురాలు రెడ్డిమల్ల విజయ, గుంటకండ్ల అశోక్ రెడ్డి, నాతి వీరమల్లు,పానుగంటి నరసింహ రెడ్డి,పసుపులేటి వెంకట్ రెడ్డి,వెంకట బిక్షం,కడియం పరమేశ్, యాలమకంటి సోమయ్య,వేణు, శ్రీనివాస్, వెంకన్న,రాంరెడ్డి, దశరథ కృష్ణమూర్తి,మహేష్ , యాదగిరి సాయి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సన్మానం

పాలేరు, జూలై 22 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పమ్మి గ్రామానికి చెందిన అన్నే గాని వెంకటేశ్వర్లు, నాగమణిల, కుమారుడు యశ్వంత్ ఇంటర్మీడియట్, ఎంసెట్, మెయిన్స్, లలోమొదటి స్థానం ఉత్తీర్ణత సాధించినందుకు కల్లుగీత కార్మిక సంఘం ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ యశ్వంత్ ముమ్ముందు పై చదువులలో మొదటి స్థానంలో నిలిచి ఉన్నతమైన ఉద్యోగం సాధించి అందరి మన్ననలు పొంది ఆదర్శవంతంగా ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్, సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండం కరుణాకర్, ముదిగొండ మండల కార్యదర్శి మొక్క నాగేశ్వరావు, సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు కోటయ్య , వంగా పవన్, స్థానిక సొసైటీ అధ్యక్షులు తండు శ్రీనివాసరావు, ఉ



పాధ్యక్షులు చి ఌ్రా కిట్టయ్య, బుడిగ లిల్లీ, కృష్ణ, తండ గోపయ్య, నేరెళ్ల నరసింహారావు, అన్నే గాని ఉపేందర్, మంద నాగేశ్వరరావు, ఆమడ గాని రామచంద్రయ్య, యశ్వంత్ తల్లిదండ్రులు అన్నే గాని వెంకటేశ్వర్లు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాల విద్యార్థులకు దుస్తులు అందజేత

### - కాంగ్రెస్ నాయకులు ముకు రోజు క్రిష్ణ చారి దంపతులు...

మాడ్గుల జులై 22 (నిజం చెపుతాం):రంగారెడ్డి జిల్లాలోని మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొకు రోజు క్రిష్ణచారి ధర్మ పత్ని కలమ్మ దంపతులు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కనిగిరి నియోజవర్గ కేంద్రంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలోని వేద సంస్కృత పాఠశాల విద్యార్థులకు సొంత ఖర్చులతో నూతన దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల వ్యవస్థాపకులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో



వేద పాఠశాల ఉపాధ్యాయ బృందం,దేవాలయ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక సమస్యల పైన నిరంతర పోరాటం చేస్తాం

### - ఏఐటియుసి సంగారెడ్డి జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూలై 22 (నిజం చెపుతాం)సంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా నాయకులు చిరంజీవి కోరారు. ఈ నెల 27 వ తేదీన సంగారెడ్డి లో టీఎన్జీవో భవనంలో జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుంది సందర్భంగా ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా కార్మిక సమస్యల పైన నిరంతరం రాష్ట్ర వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా కూడా ఆందోళన చేపడతారని అన్నారు. కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు కార్మికుల వ్యతిరేకంగా చట్టాలకు ఎప్పటికప్పుడు ఖండిస్తూ కార్మికుల పక్షాన నిలబడుతున్న సంఘం జిల్లా మహాసభలు సంగారెడ్డి పట్టణంలోని టీఎన్జీవో భవన్లో నిర్వహించడం జరుగుతుందన్నారు . ఈ మహాసభలో అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం ఎఫ్ సి అమాలి కార్మికుల గ్రామపంచాయతీ మున్సిపల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేసే కార్మికుల సమస్యల పైన ఏఎన్ఎం సమస్యల పైన ఈ మహాసభలో చర్చించడం



జరుగుతుందన్నారు ఈ సభకు ముఖ్యఅతిథిగా యూసుఫ్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారని అన్నారు ఈ జిల్లాలో ఉన్న కార్మికుల సమస్యల పైన ఈ మహాసభ చర్చించడం జరుగుతుంది ఈ మహాసభ లో తీసుకున్న నిర్ణయాలను అమలయ్యే వరకు ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాట నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు అశోక్, కాశీనాథ్ ,శివరాజ్, పండరి తదితరులు పాల్గొన్నారు

# కలుషిత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు..





### -కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, జులై 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లోని స్థానికవాసులు కలుషిత నీటి సమస్యపై కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి కలుషిత త్రాగునీటి సమస్యను పరిష్కరించారు. అనంతరం నెహ్రూనగర్, ప్రశాంతినగర్ కాలనీవాసులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు. దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. దీన్ని అదిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి, డ్రైనేజీ పైపులైన్‌లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. అనంతరం రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించమని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశించారు. రోడ్డు వెడల్పు కొరకు అడ్డుగా ఉన్న అరుగులను, ర్యాంపులను తొలగించాలని రోడ్డు వెడల్పు కొరకు స్థానికవాసులు సహకరించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ %డ% ఎస్ బి డిఈ నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, శ్రీకాంత్ దేవులపల్లి, నర్సింహా రెడ్డి, ప్రభాకర్, మహేందర్ సింగ్, రేణు, దస్తగిరి, స్వామి, మహేష్, ప్రభాకర్, మల్లేష్, విజయ్, శ్రీశైలం, కుమార్, అశోక్, వంశీ, సాయి, చంటి మహిళలు స్వర్ణ, కాంత కుమారి, ప్రసన్న, పుష్ప, రాజమణి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ ఆకాష్ పార్థివదేహ అంతిమయాత్ర ఇచ్చోడ నుండి స్వగ్రామంవర్త మన్నూర్ వరకు కొనసాగింది..

ఇచ్చోడ జులై 22,(నిజం చేపుతాంన్యూస్)ఈనెల 20వ తేదీన అస్సాం రాష్ట్రంలోని.. కర్బిలాన్ డిప్ అస్సాం రైఫిల్స్ విభాగంలో జీడిగా విధులు నిర్వహిస్తున్న నలువాల ఆకాష్ (23)20 కిలోమీటర్ల పరుగు లో భాగంగా అస్వస్థతకు గురై గుండెపోటుతో మరణించటం జరిగింది,, ఈరోజు ఇచ్చోడ మండల కేంద్రం నుండి వారి సొంత గ్రామం వర్తమన్నూర్ కు అంతిమ యాత్ర చేరుకున్న అనంతరం ఆ యొక్క పార్తివదేహాన్ని కుటుంబ సభ్యులకు ఆర్మీ అధికారులు అప్పగిస్తూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. చెట్టు అంత కొడుకు చనిపోయిన దృశ్యాన్ని చూసిన తల్లిదండ్రులు బోరును విలపించిన సంఘటన అందరిని కలిచి వేసింది కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఆ యొక్క కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయడం



జరిగింది,, అంతిమయాత్రలో అన్ని గ్రామాల పెద్దలు యువకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని దేశభక్తిని చాటుతూ అమరుడైన వీర జవాన్ నలువల ఆకాష్ జోహార్ జోహార్ అంటూ వారికి ఘనమైన నివాళులర్పించారు..

# బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మసీదు బండ లో మారబోయిన సంపత్ యాదవ్ సంతాప సభ..



శేరిలింగంపల్లి, జులై 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు మారబోయిన సంపత్ యాదవ్ సంతాప సభ కార్యక్రమం ను నిర్వహించారు. బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు ముందుగా సంపత్ యాదవ్ ఆకస్మిక మృతి పట్ల వారి ఆత్మకు శాంతి చేకూ రాలని సభ్యులు ఒక రెండు నిమిషాలు ఆత్మ శాంతి కోసం పార్టీ కార్యకర్తలతో కలసి మౌనం పాటించారు. అనంతరం సీనియర్ నాయకుడు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ కోసం సంపత్ యాదవ్ చాలా కష్టపడ్డాడు , అతనికి ఊహ తెలిసినప్పటినుండి బి ఆర్ ఎస్ పార్టీ కోసమే శ్రమించాడు, ప్రతి ఉద్యమంలో, ముందుండి నడిపేవాడు బి ఆర్ ఎస్ బాపు అయిన కేసీఆర్ కి వీరాభిమాని అతను హఠాత్తుగా మరణించడం చాలా బాధాకరంగా ఉంది. చాలా చిన్నతనంలోనే




అతను చనిపోవడం బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటు. అతను మాలో ఒక్కడిలో ఉండేవాడు ఇప్పుడు లేడు అనుకోవడం కూడా చాలా బాధ గా ఉంది. పార్టీ కోసం అతను ఎంత కష్టపడ్డాడో మా పార్టీలోని సభ్యులకు మాత్రమే తెలుసు బయట ఉన్న ప్రజలకు కూడా తెలుసు అని. సంపత్ లేని లోటు ఎవరు తీర్చలేదని ఈ సభ సందర్భంగా తెలియ జేశారు. %దీ%సంపత్ యాదవ్ ఆత్మకు శాంతికూర్చాలని ఆ భగవంతుని వేడుకోవడం జరుగుతుంది. సభ్యులు ఆయన చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాలుగోన్నారు.

# బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి, జులై 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గంగారం లోని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు మల్లికార్జున మాట్లాడుతూ మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకెన్నో చేసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము. మీయొక్క రాజకీయ బాట మాకు నిదర్శనం. రాబోయే కాలంలో కూడా మీలాగే ప్రజల సేవ చేసుకుంటూ మీలాగా అంచులు అంచులు ఎదగాలని కోరుకుంటూ మరొకసారి మా హరీష్ అన్నకు జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు. ఈ కార్యక్రమం లో మల్లికార్జున, హరీష్, నిఖిల్, సాయి, అలీషాన్ తదితరులు పాలుగోన్నారు.



# ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి రైల్వే కోడూరు వైస్ చైర్మన్ గా డి. సతీష్ కుమార్ నియామకం

శేర్లింగంపల్లి మంగళవారం జులై 22 ( నిజం చెపుతా%శీ% న్యూస్ ) సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రైల్వే కోడూరు నియోజకవర్గం వైస్ చైర్మన్ గా డి. సతీష్ కుమార్ ను మంగళవారం కడప జిల్లా కార్యాలయంలో జాతీయ చైర్మన్, ప్రముఖ న్యాయవాది డా. కొప్పుల విజయ్ కుమార్ నియమించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులను కాపాడుకోవడం మన అందరి భాద్యత అన్నారు. ఆర్టికల్ 14 ప్రకారం ఎవరూ కూడా కుల, మత, వర్గ, వర్ణ, రాజకీయ, లింగ వివక్ష చూపకుండా అందరినీ సమానంగా చూడాలన్నారు. ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో భాగంగా ప్రతి ఒక్కరి జీవన విధానానికి ఆటంకం కలిగించే విధంగా చేయకూడదు అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టానికి రాజ్యాంగానికి కట్టుబడి నడుచుకోవాలని సూచించారు. రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలకు సతీష్ కుమార్ నిత్యం అందుబాటులో ఉండి సహకారం అందించాలని సూచించారు. అనంతరం సతీష్ కుమార్ మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి నియోజకవర్గం బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ చైర్మన్ డా.



కొప్పుల విజయ్ కుమార్ గారికి తనకు ఈ పదవి రావడానికి సహకరించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను నిరంతరం ప్రజా సేవలో ఉంటానని, నిజమైన భాదితులకు తన వంతు సహకారం అందిస్తానని, భారత రాజ్యాంగానికి, చట్టానికి, సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సిద్ధాంతాలకు కట్టుబడి విధులు నిర్వహిస్తానని ప్రమాణం చేశారు.

# ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 22 (నిజం చెపుతాం మంచిర్యాల్ జిల్లా జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గొర్రె శాంతయ్య గారు కువైట్ దేశంలో చిక్కుకున్న సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గొర్రె శాంతయ్య తో మాట్లాడి ధైర్యాన్ని కల్పించారు. కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి కుటుంబానికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని గొర్రె శాంతయ్యని కువైట్ దేశం నుండి మన దేశానికి రప్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మండల ఎస్సీ సెల్



అధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్య, రాంపూర్ మాజీ సర్పంచ్ అలుగునూరి పద్మారావు, సయ్యద్ సమీర్, మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు

# అక్రమంగా పశువులను రవాణా చేస్తున్నా వాహనం పట్టివేత

**- డ్రైవర్ పై కేసు నమోదు**

చౌటుప్పల్,జులై22(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పరిధిలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద మంగళవారం మధ్యాహ్నం 1:30 గంటలకు చౌటుప్పల్ పెట్రోల్ మొబైల్– %×% వాహనాలు తనిఖీలు చేస్తుండగా 1:45 గంటల సమయంలో ఏపి24%ఇజ%2705 గల మహేంద్ర బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా,అందులో మొత్తం 08 పశువులు ఉన్నాయి.ఈ పశువులను కోదాడ సంత నుండి కొనుగోలు చేసి హైదరాబాదులోని బహదూర్ పురలోని తబేళాకు తరలిస్తుండగా చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు.వారి వివరాలు తెలుసుకొనగా డ్రైవర్ బానోతు సురేందర్(29),కోదాడకు చెందిన వాహన



యజమాని ఎస్కే యూసుఫ్(30) గా గుర్తించి,పోలీసులు కేసు నమోదు చేసి,దర్యాప్తు ప్రారంభించారు.

# శ్రీ పెద్దమ్మ తల్లి మరియు లింగమయ్య దేవాలయం నిర్మాణానికి విరాళం

**- అందజేసిన బి ఆర్ యస్ పార్టీ నాయకులు నేనావత్ కిషన్ నాయక్**

ఢిండి జులై22 నిజంచెపుతాం :డిండి మండలం లోని తిప్పనేని గౌరారం గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి మరియు లింగమయ్య దేవాలయం నిర్మాణం కి 30,000/- రూపాయల విరాళం ఆలయ కమిటీకి అందజేసిన బి ఆర్ యస్ పార్టీనాయకులు నేనావత్ కిషన్ నాయక్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పెద్దమ్మతల్లి మరియు లింగమయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి అని అన్నారులి



# డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**- మత్తు పదార్థాలు, నిషేధిత యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు**
**- మునుగోడు ఎస్సై ఇరుగు రవి**

మునుగోడు జులై 22 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు ఆన్లైన్ బెట్టింగ్, లోన్ యాప్ లకు విద్యార్థులు యువకులు దూరంగా ఉండాలని మునుగోడు ఎస్సై ఇరుగు రవి అన్నారు. డివైఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఈనెల 24 నుంచి ఆగస్టు రెండు వరకు నిర్వహించే సైకిల్ యాత్ర పోస్టర్ను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆవిష్కరించి మాట్లాడారు. సమాజ మార్పు కోసం, డ్రగ్స్ ను, గంజాయిని అరికట్టాలని జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేస్తున్న డివైఎఫ్ఐ కమిటీకి అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం సమాజాన్ని డ్రగ్స్ అనే మహమ్మారి పట్టిపీడిస్తుందని ఈ మహమ్మారిని అరికట్టడానికి పోలీస్ శాఖ అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నా చర్యలను గుర్తు చేశారు. తెలిసి తెలియకుండా ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుకోవడం వల్ల ఆత్మహత్యలు చేసుకోని అనేకమంది యువకులు 30 ఏళ్ల లోపు వారు రాష్ట్రవ్యాప్తంగా చనిపోయిన సంఘటన గుర్తు చేశారు.ఎలాంటి లోన్ యాప్లకు, బెట్టింగ్ యాప్ లకు విద్యార్థులు, యువకులు అలవాటు పడకుండా అవగాహన




కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులు, యువకులు చెడు మార్గంలో ప్రయాణించడం వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అయిపోయి ఆర్థికంగా, మానసికంగా నష్టపోవడం జరుగుతుందని అన్నారు. డ్రగ్స్ గంజాయిని రవణ చేస్తున్న వారిపై నిషేధిత యాప్లను ప్రమోట్ చేస్తున్న వారిపై చట్టైదిత్య చర్యలు తీసుకొని వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా గంజాయి సేవిస్తున్నటువంటి సమాచారం ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ప్రజలకు విద్యార్థి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, మండల అధ్యక్షులు బొడ్డుపల్లి నరేష్, మండల కమిటీ సభ్యులు ఖమ్మంపాడు రవి, యాదయ్య, సురేష్ పాల్గొన్నారు...

# చౌటుప్పల్ లో నూతన రేషన్ కార్డులను పంపిణీ

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**
**- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

చౌటుప్పల్,జులై22నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బిఆర్కే కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న పేదలకు మేము న్యాయం చేశామన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కార్డు మంజూరు చేసి సన్నబియన్ ద్వారా వారి కడుపు నింపాలనదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.గత ప్రభుత్వంలో రేషన్ షాప్ ల ద్వారా వచ్చిన నాణ్యతలేని బియ్యం దళారుల చేతుల్లోకి పోయేవని,ఇప్పుడు సన్న బియ్యం ఇవ్వడం వలన ప్రతి ఒక్కరి పేదవాని కడుపులు నింపుతున్నాయని తెలిపారు.రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు రావడానికి తాను కట్టుబడి ఉన్నానన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీగా ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామని,ఎవరికి అన్యాయం జరగకుండా సంక్షేమ పథకాలు అందించేందుకు అధికారులు



బాధ్యతతో పనిచేయాలని సూచించారు.అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ ఇప్పించే బాధ్యత నాదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి,తాహసిల్దార్ వీరబాయి,పబ్బు రాజు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,కొయ్యడ సైదులు గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,ఎండి బాబాషరీఫ్, అంతటి బాలరాజు, బొడిగ బాలకృష్ణ,మోగుదాల రమేష్ గౌడ్,చింతల సాయిలు,సందగల్ల సతీష్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.ం

# ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణం విరాళం

డిండి జులై 22 నిజంచెపుతాం : డిండి మండలం లోని కాటికబండ తండాలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణానికి బి ఆర్ యస్ రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్ ఆలయం నిర్మాణానికి 1,00,000/- లక్ష రూపాయల విరాళం ను ఆలయకమిటీ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణం లో పాలుపంచుకువడం అదృష్టంగా భవిస్తున్న అనిఅన్నారు .ఆ ఆంజనేయ స్వామి అనుగ్రహం ప్రజలపై ఎల్లపుడు ఉండాలి అని అన్నారు.



# నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం





రామన్నపేట జూలై 22 (నిజం చెపుతాం) రామన్నపేట మండలానికి సంబంధించిన నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మీ చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వాలన్న ఆలోచన ఎందుకురాలేదన్నారు. గత మీ ప్రభుత్వములో పేదలకు సన్న బియ్యం ఇవ్వాలన్న సోయి ఎందుకు రాలేదని దుయ్యబట్టారు. మా ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం ఇస్తుందన్నారు. ప్రజలు ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కెసిఆర్ కుటుంబం కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారు. రైతులకు500 రూపాయల బోనస్, సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ లాంటి పథకాలు ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం అయ్యాయన్నారు. మన జిల్లాలో 10 సంవత్సరాలుగా మంత్రిగా చేసిన వ్యక్తి శివన్న గూడెం, అయిటిటిపాముల, నక్కలగండి, ధర్మారెడ్డి పిల్లాయిపల్లి ఏ ఒక్క కాల్వను కూడా పూర్తి చేయలేదు. బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఇల్లు ఇస్తానని మోసం చేసి ఒక్క పేదవాడికి కూడా డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం అని అన్నారు. మా ఇందిరమ్మ ప్రభుత్వంలో నిరుపేద అర్హులందరికీ ఇల్లు మంజూరు చేశామన్నారు. ఆదాని భూములు కొన్నది కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అని, ఆదానివాళ్లు సిమెంట్ ఫ్యాక్టరీని తెస్తే దానికి మేము వ్యతిరేకంగా అఖిల పక్షంతో కలిసి పోరాడి ఆపింది కూడా మేమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో రాములు, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పున్న జగన్మోహన్, తాటిపాముల శేఖర్ గౌడ్, పున్న రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, గోదాసు శిరీష పృధ్విరాజ్, మారేపల్లి మల్లారెడ్డి, మాదురి జ్యోతి రామచంద్రరావు, గాదే శోభారాణి, అప్పం లక్ష్మీనర్సు, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రేహాన్, పూస బాలనరసింహ, గుత్తా నరసింహారెడ్డి, బత్తుల కృష్ణ గౌడ్, బొడ్డు సురేందర్రావు, కునూరు సాయికుమార్ గౌడ్, గోదాసు శ్రీమన్నారాయణ, బొక్క పురుషోత్తం రెడ్డి, ఉప్పు ప్రకాష్, కడమంచి సంధ్య, , కొమ్ము శేఖర్, కోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు






**- సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 22 (నిజం చెపుతాం)మంగళవారం వనపర్తి జిల్లాలోని రాజాపేట్ గ్రామంలో ఉన్న గాయత్రి పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ. కళాశాలలలో నూతనంగా అడ్మిషన్లు జరుగుతున్న వేళ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడే ప్రమాదం ఉందని కాబట్టి ప్రతి కళాశాలలో కూడా యాంటీ ర్యాగింగ్ కమిటీ ను ఏర్పాటు చేయాలని. కమిటీ సభ్యుల వివరాలను నోటీస్ బోర్డులో ఉంచాలని సూచించారు. ప్రతి విద్యార్థితో కూడా ర్యాగింగ్ కు పాల్పడమని అంగీకార పత్రం తీసుకోవాలని తెలియజేశారు.మరియు మోటార్ వెహికల్ యాక్ట్, పోక్సో యాక్ట్, బాల్యవివాహాల నిర్మూలన చట్టం మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, కళాశాల చైర్మన్ రఘువీరారెడ్డి, అధ్యాపకులు మరియు విద్యార్థులు, పాల్గొన్నారు

# శాస్త్ర సాంకేతిక నూతన పద్ధతుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి





**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**
**- సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బందికి పూర్తి అవగాహన పెంచుకోవాలి**
**- శిక్షణ ద్వారా సిబ్బంది అన్ని రకాలుగా నిష్ణాతులు కావాలి**
**- అనుమానిత వ్యక్తుల సమాచారం నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం**
**- పోలీస్టేషన్ రైటర్స్, సీసీటీఎన్ఎస్ రైటర్లకు, పోలీసు సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ఎస్పీ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 22 (నిజం చెపుతాం) మంగళవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు పని విభాగాల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లో కానిస్టేబుళ్లకు పోలీస్టేషన్ రైటర్స్, సీసీ టీఎన్ఎస్ రైటర్లు, టెక్ టీం కానిస్టేబుళ్లు,కొత్త పోలీసు సిబ్బందికి శిక్షణ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్టేషన్లో కేసులు పెండింగ్ లేకుండా పనిచేయాలని, ఎప్పటికప్పుడు కేసు వివరాలు సి సి టి ఎన్ ఎస్ అంతర్జాలంలో నమోదు చేయాలని కేసుల యొక్క పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్.ఐ.ఆర్ నుండి చార్జ్ షీట్ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు గురించి అనగా ఎఫ్.ఐ.ఆర్, పంచనామా నేరస్తుల ఒప్పుకోలు పంచనామ స్టేట్మెంట్ రికార్డు చేయు విధానము అటువంటి విషయాలను శిక్షణ ద్వారా క్షుణ్ణంగా నేర్చుకోవాలని. నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగినటువంటి నేరానికి మరియు నేర స్థలానికి జత చేయడం విషయాలను నూతన టెక్నాలజీని వాడుకునే విషయంలో ఏ ఏ పద్ధతులని వాడవలెను తెలియజేశారు పాత కేసుల యొక్క విచారణలో ఉన్నటువంటి విషయాలు తెలియపరచి చార్జ్ షీట్ రిపోర్టు కోర్టులలో సమర్పించె వరకు ఫారెన్సిక్ సైన్స్ ను వాడుకునే విధివిధానాలను మరియు కోర్టులో వేసే చార్జ్ షీట్ తయారుచేసి విధివిధానాలను కూడా తెలియజేయడం జరిగింది.ఇట్టి శిక్షణను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తదుపరి స్టేషన్ రైట్స్ సంబంధిత పోలీస్టేషన్లో వెళ్లిన తర్వాత తమ సిబ్బందికి మరియు సంబంధిత అధికారికి ఇట్టి శిక్షణ కాలంలో నేర్చుకుంది సవివరంగా వివరించి తెలియజేయాలని తెలియజేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేసులలో పరిపక్వతను సాధించాలని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి అన్ని రకాలుగా శిక్షణ అందజేసి నిష్ణాతులను చేయడం జరుగుతుందని సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిష్ణాతులైన సిబ్బందిచే ప్రత్యేకంగా శిక్షణను అందజేయడం జరుగుతుందని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని కేసుల దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలని ఎస్పీ అన్నారు.అదేవిధంగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల పరిధి గ్రామాలలో కాలనీలలో కేసుల ఛేదన సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఎక్కడైనా ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని, సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని,సీసీ కెమెరాల ద్వారా ఈమధ్యకాలంలో చాలా కేసులు ఛేదించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లా అంతట ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి పోలీస్ కార్యాలయం నుండి కేసులను ఛేదించడానికి మానిటరింగ్ చేస్తారని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి, డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, ఏహెచ్ టియు ఎస్సై,అంజద్, ఐ టి కోర్ టెక్నికల్ టీం సిబ్బంది, గోవింద్, రవీందర్ బాబు, పోలీసు సిబ్బంది, మహిళ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పెండింగ్ లో ఉన్న 8300 వేలకోట్లు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి





ం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 22(నిజం చెపుతాం)పెండింగ్ లో ఉన్న 8300 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతోటి ఛలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత ఆరు సంవత్సరాల నుంచి 8300వేల కోట్ల స్కాలర్షిప్లో పెండింగ్లో ఉన్నాయి విడుదల చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు గత పది సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేయకుండా కాలయాపన చేసింది ప్రభుత్వ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించింది, నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పేరుతోటి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న స్కాలర్షిప్లు విడుదల చేయడంలో చిత్తశుద్ధి కనబడటం లేదు తన తన మేనిఫెస్టోలోని అధికారులు వస్తే ఏడారిలోనే ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిగా చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు దాని ఊసి కూడా ఎత్తడం లేదు ఒకవైపు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల బలవపదం చేస్తామంటున్న ప్రభుత్వం మరోవైపు ఎలాంటి అనుమతులు లేని ప్రైవేట్ విద్యాసంస్థలను స్థానిక ఎమ్మెల్యేలు ప్రారంభించడం సిగ్గుచేటు అదేవిధంగా జిల్లాలో ప్రవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ చేస్తున్న అధికారులు చూసి చూడంగానే వివరిస్తున్నారు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవేటు విద్యాసంస్థలు తొత్తుగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు లేవు,విద్యార్థులకు ఇప్పటివరకు రెండు దుస్తుల,పూర్తిస్థాయిలో పుస్తకాలు ఇవ్వలేదు అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్లో పూర్తిగా శిథిల వ్యవస్థలో ఉన్నాయి తెలంగాణ విద్యా సంస్థలు అంటేనే గురుకులం చెప్పుకున్న రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో రోజుకు ఫుడ్ పాయిజన్ గురవుతున్న కనీసం అధికారులు పరామర్శించడం గాని సమీక్షించడం కానీ జరపడం లేదు,గురుకులాల మీద చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దె కొనసాగుతున్నాయి అద్దె భవనాలు కూడా కిరాయికి కట్టలేక యజమానులు తాళాలు వేసే పరిస్థితి ఉన్నది సంక్షేమ హాస్టళ్లకు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలకు బస్ సౌకర్యం లేదు బస్ సౌకర్యం లేక విద్యార్థులు నడుచుకుంటూ ఆటోలకు పాఠశాలకు వెళ్తున్నారు జిల్లాలో ప్రభుత్వ విద్యా రంగం బలోపేతంపై జిల్లా కలెక్టర్ విద్యార్థి సంఘాల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి జిల్లావ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని లేనియెడల జిల్లా అధికారులను ఎమ్మెల్యేలను జిల్లా వ్యాప్తంగా ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతున్నది,విద్యార్థులకు పోలీసులకు తోపులాటతో చాలామంది విద్యార్థులకు గాయాలకు జరిగాయి ప్రజా ప్రభుత్వం చెప్పుకుంటున్నటువంటి ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన తీసుకొస్తున్నామని చెప్పిన,అధికారులు విద్యార్థుల వచ్చి సమస్యలను తెలుసుకునే సమయం కూడా లేకుండా విద్యార్థుల మీద పోలీసుల లాటి చార్జ్ చేయడం సిగ్గుచేటు ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి చర్యలు మానుకోవాలని లేనియెడల విద్యార్థులే ప్రతిఘటించాల్సిన పరిస్థితి వస్తుందని కావున ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేస్తున్నాము,ఇంక ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,కాసుల నరేష్,ఈర్ల రాహుల్,జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్,ధరావత్ జగన్, బుగ్గ ఉదయ్,ఈర్ల కార్తీక్,ఎండి నేహాల్, హిందు రాణి,గాయత్రి, శ్రావణ్ రెడ్డి,మైసూర్ల నరేందర్ మహేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాదేశిక ఎన్నికలపై బిగ్ అప్‌డేట్.. బ్యాలెట్ పేపర్ల కలర్ ఫిక్స్

**- ఇద్దరు పిల్లల కంటే ఎక్కువగా ఉన్న వారు సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేయొచ్చు**

చౌటుప్పల్,జులై22(నిజం చెపుతాం): రాష్ట్రంలో త్వరలో ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఎలక్షన్స్‌కు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు స్పీడప్ పెంచారు.ఈ క్రమంలో బ్యాలెట్ పేపర్ల కలర్లను ఫైనల్ చేశారు.ఎంపీటీసీకి గులాబీ,జెడ్పీటీసీకి తెలుపు రంగు బ్యాలెట్‌వినియోగించనున్నారు. దీనిపై ఇప్పటికే జిల్లా అధికారులకు ఆదేశాలు అందాయి.ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.పోలింగ్‌సిబ్బందిని నియమిస్తున్నారు. పోలింగ్,బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్సులు, స్టేషనరీ తదితర వాటన్నింటినీ మరోసారి సరిచూసుకొని సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.

### 400 మందికి ప్రిసైడింగ్ అధికారి...

ఒక పోలింగ్‌కేంద్రంలో 400 మంది వరకూ ఓటర్లు ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారి, నలుగురు పోలింగ్‌అధికారులను నియమించనున్నారు. 400 నుంచి 600 వరకూ ఓటర్లు ఉంటే ఒక ప్రిసైడింగ్‌ఆఫీసర్, ఐదుగురు పోలింగ్ అధికారులను నియమిస్తారు.ఓటు వేసేటప్పుడు ఓటరు ఎడమ చేతి చూపుడు వేలుకు సిరా వేస్తారు. బాణం క్రాస్ మార్క్‌రబ్బరు స్టాంపుతో ఓటు వేస్తారు.మొదట ఎంపీటీసీకి ఓటు వేసిన తర్వాత జెడ్పీటీసీ బ్యాలెట్‌పేపర్ ఇస్తారు. ఒకేసారి రెండు బ్యాలెట్‌పేపర్లు ఇవ్వరు.ఓటు ఎవరికీ కనిపించకుండా వేయాల్సి ఉంటుంది. ఇష్టం వచ్చినట్టు చూపించి వేస్తామంటే నిబంధనలు అంగీకరించవు.ప్రతి బ్యాలెట్ పేపర్ వెనకాల ప్రిసైడింగ్‌అధికారి తప్పకుండా సంతకం చేయాల్సి ఉంటుంది. ప్రతి బ్యాలెట్ పేపర్ వెనుక ప్రత్యేక గుర్తు ఒక వలయంలో భిన్నంగా ఉంటుంది. ఇందులో గణితంలో భాగాహారం విధానంలో పైన మండల ప్రజా పరిషత్ కోడ్,కింద జిల్లా ఎన్నికల అధికారి ఆమోదించిన పోలింగ్‌స్టేషన్ నంబర్ ఉంటుంది.

### ముగ్గురు ఎంపీటీసీలకు ఒక రిటర్నింగ్ అధికారి...

మూడు అంత కంటే ఎక్కువ కానీ తక్కువ ఉన్న ఎంపీటీసీలకు ఆయా జిల్లాల్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఒక గెజిటెడ్ అధికారిని రిటర్నింగ్ ఆఫీసర్‌గా నియమిస్తారు. జెడ్పీటీసీకి మరో రిటర్నింగ్ అధికారిని నియమిస్తారు. ఎంపీటీసీ స్థానాల రిటర్నింగ్ అధికారులందరూ జెడ్పీటీసీ రిటర్నింగ్‌అధికారికి సహాయ రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు.2018 తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 243(3) ప్రకారం ఏ అభ్యర్థి కూడా ఒక మండల ప్రజాపరిషత్‌లేదా జిల్లా ప్రజా పరిషత్‌లోని ఒకటి కంటే ఎక్కువ ప్రాదేశిక నియోజకవర్గాలకు పోటీ చేయొద్దని స్పష్టం చేస్తోంది.ప్రతి ఎంపీటీసీ,జెడ్పీటీసీ అభ్యర్థి నామినేషన్‌వేసేందుకు కనీసం ఒక రోజు ముందుగా ఎన్నికల వ్యయం కోసం ప్రత్యేకంగా బ్యాంకులో ఖాతా తెరిచి,ఖాతా నంబర్ నామినేషన్ వేసే సమయంలో ఆర్‌వోకు రాత పూర్వకంగా ఇవ్వాలి. ఎన్నికల వ్యయం మొత్తం ఈ ఖాతా ద్వారా మాత్రమే చేయాలి.అభ్యర్థి సొంత నిధులతో సహా ఇతర మార్గాల ద్వారా వచ్చిన డబ్బును సైతం ఈ ఖాతాలో జమ చేసి ఖర్చు పెట్టాల్సి ఉంటుంది.

### పోటీ చేయాలంటే 21 ఏళ్లు నిండాల్సిందే..

జెడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచ్,వార్డు మెంబర్‌కు పోటీ చేసే వారు ఖచ్చితంగా 21 ఏండ్లు నిండి ఉండాలి. ఏదైన గ్రామ సేవలకు కానీ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక సంస్థల అధికారి, ఉద్యోగి,ప్రభుత్వ నిధుల నుంచి సహాయం పొందుతున్న ఏదేని సంస్థలోని ఉద్యోగి,శాసనసభ లేదా పార్లమెంట్‌ఉభయ సభలు చేసిన చట్టం కింద ఏర్పాటైన ఏదైనా సంస్థ కార్యనిర్వహక సభ్యుడు,ఉద్యోగి, వీరిలో ఎవరు కూడా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు అనర్హులు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువగా ఉన్న వారు సైతం ఈ ఎన్నికల్లో పోటీ చేయొచ్చు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో మార్పు తీసుకొచ్చింది.ఈ సారి నోటా గుర్తు సైతం బ్యాలెట్‌పేపర్‌లో ఉండనుంది.

# ఘనంగా బోయిని పెల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



చందుర్తి జూలై 22(నిజం న్యూస్): మంగళవారం రోజున చందుర్తి మండల కేంద్రంలో మార్కండేయ దేవాలయ ఆవరణలో మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య ఆధ్వర్యంలో ఘనంగా మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిని పల్లి వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా మార్కండేయ దేవాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వినోద్ కుమార్ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండి ఇలాంటి ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సిరికొండ మల్లయ్య, మార్త గంగాధర్, లక్కర్సు మహేష్, బత్తుల శ్రవణ్, గొల్లెం రాజు, బత్తుల వంశీ, చందుర్తి పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుక దేవరాజం, అడగట్ల శంకర్ నడిగట్ల, అశోక్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మకూరు పోలీస్టేషన్ ఆకస్మిక తనిఖీ

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 22 (నిజం చెపుతాం)మంగళవారం రోజు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆత్మకూరు పోలీస్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీసస్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు సిబ్బంది విధులను పరిశీలించి పలుసూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఆత్మకూరు పట్టణంలో ఎలాంటి గాంజాయి, గేమింగ్, బెట్టింగ్, గంబ్లింగ్ నిర్వహించకుండ సమాచారం సేకరిస్తూ రాత్రి వేళలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్క వార్డుకు, గ్రామానికి వీపిఓ ను కేటాయించి సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని అసాంఘిక కార్యకలాపాలపై పూర్తి సమాచారాన్ని రాబట్టాలన్నారు. పోలీసులకు గౌరవం వారి యొక్క యూనిఫామ్ దానిని సక్రమంగా ధరిస్తూ విధులను ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, క్రమశిక్షణ సమయపాలనతో ఉండాలని సూచించారు. ప్రజలను పోలీసులు నిరంతరం కనిపిస్తూ ఎలాంటి సమస్యలకైనా నిమిషాల వ్యవధిలో సంఘటనా స్థలాలకు చేరుకొని, సాధ్యమైనంత వాటిని పరిష్కరిస్తూ ప్రజలను పోలీసుల నమ్మకాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు పూర్తి అప్రమత్తలతో విధులను నిర్వర్తించి ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చూడాలన్నారు. కష్టపడి పనిచేసి ప్రజలకు మంచి సేవ చేయాలని సూచించారు. ప్రజలకు న్యాయం జరిగినప్పుడు సరైన సమయంలో స్పందించినప్పుడు పోలీసుల కీర్తి ప్రతిష్టలు ఉన్నత శిఖరాలకు చేరుతాయని సూచించారు. వనపర్తి జిల్లాలోని ప్రజలు బీదవారని వారందరికీ సరైన న్యాయం సరైన సమయంలో అందజేసేలా కృషి చేయాలన్నారు. కేసులో నమోదు దర్యాప్తులో ఎలాంటి జాప్యం వహించకుండా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పట్టణాన్ని వివిధ భాగాలుగా విభజించి అధికారుల పర్యవేక్షణతో కేటాయించి కేసులను కేసుల దర్యాప్తును కేటాయించి ప్రతి ఒక్కరికి సమానమైన విధులు వచ్చే విధంగా పర్యవేక్షించాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ ఒక కుటుంబంలా కలిసి ఉంటూ విధులను విభజించుకొని కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు.గణేష్ ఉత్సవాలలో డిజే సౌండ్ మిక్సర్లు, ఉపయోగించడాన్ని నిషేధిస్తూ జిల్లా ఎస్పీ కీలక నిర్ణయం తీసుకున్నారు. సాంప్రదాయ బద్ధంగా శబ్ద శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు మరియు ప్రజలు ప్రజాప్రతినిధులు షేర్ బ్యాండ్, సన్నాయి, డిల్లెం బల్లెం, కోలాటం, చెక్కభజన, పండరి భజన, ముత్య ప్రదర్శనలతో ఉత్సవాలు జరుపుకుంటూ శబ్దకాలుష్యాన్ని నివారిస్తూ దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో అందరూ భాగస్వాములు కావాలని ఎస్పీ అన్నారు.ఈ డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే (బి ఎన్ ఎస్) 223, 280, 292, 293, 324, బి ఎన్ ఎస్ 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. ఈ నిషేదిత ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యము ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ, శివకుమార్, ఆత్మకూరు ఎస్సై, నరేందర్, ఆత్మకూరు శిక్షణ ఎస్సై, హిమబిందు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ,జులై 22,(నిజం చెబుతాం)మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్లో మహిళా బ్యూటీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మేకప్ మరియు హెయిర్ పే నిర్వహించిన ఒక్క రోజు




సెమినార్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని అన్నారు..తమ ఎంచుకున్న రంగాల్లో రాణిస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతులను అప్ గ్రేడ్ చేసుకుంటూ ముందుకు పోవలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు.అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు చేయూత ఇస్తుందని పేర్కొన్నారు.

## రెసిడెన్షియల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 22 (నిజం చెపుతాం)భూభారతి చట్టం- 2025 రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను నాణ్యమైన విధానంలో పరిష్కరించేందుకు చర్యలు - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనము అందించే విధంగా పర్యవేక్షణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వెనుకబడిన సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో జిల్లాలలో ఆయా శాఖల పనితీరు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ భూభారతి చట్టం చాలా బాగుందని, దాన్ని మంచిగా అమలు చేసి, ఫలితాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల్ని పరిష్కరించే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. నిర్దేశించిన విధంగా ఆగస్టు 15 తేదీలోపు దరఖాస్తుల్ని పరిష్కరించే ప్రక్రియ పూర్తి చేసే విధంగా పనిచేయాలన్నారు. ఏవైనా దరఖాస్తులు తిరస్కరించిన పక్షంలో తప్పనిసరిగా కారణం తెలియజేయాలని అందుకు సీలింగ్ ఆర్డర్ కూడా ఉండాలని ఆదేశించారు. ప్రతి ఒక్క దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన చేయాలని సూచించారు.లైసెన్సుడు సర్వేయర్లకు సంబంధించి





కొనసాగుతున్న శిక్షణ శిబిరాలను కలెక్టర్లు సందర్శించాలని, అదేవిధంగా ఈనెల 27వ తేదీన వారికి నిర్వహించబోయే పరీక్షను కూడా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులకు ఇసుక విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పేమెంట్ల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులకు కలెక్టర్లు ఆదేశించాలన్నారు. ఇసుక కొరత కారణంగా ఎక్కడా కూడా ఇళ్ల నిర్మాణం ఆగొద్దని సూచించారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం విషయంలో ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలన్నారు. కలెక్టర్లు ఈ విషయంలో మండల స్థాయి కమిటీలు వేసి నిరంతరం పర్యవేక్షణ కొనసాగేలా చూడాలన్నారు. అదేవిధంగా వసతి గృహాల్లో పరిశుభ్రత లోపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 100% నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలను నాటాలని మంత్రి కొండా సురేఖ తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వివరిస్తూ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా పకడ్బందీగా పర్యవేక్షణ నిర్వహించడం జరుతుందన్నారు. మౌలిక వసతులపై దృష్టి సారించడం జరిగిందన్నారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్య శాఖ అధికారికి సూచించారు.భూభారతి రెవెన్యూ సదస్సు సందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నాణ్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సమావేశంలో డి ఆర్ డి ఓ పి డి ఉమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ మహాకవి దాశరథి శత జయంతి వేడుకలు

**- విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు**

వేములవాడ,జులై 22,(నిజం చెపుతాం)"నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని గర్వంగా చాటిచెప్పిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో దాశరథి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు




అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "తెలంగాణ మహాకవి దాశరథి ఓ ఉద్యమం, ఆయన కవిత్వం ఓ తిరుగుబాటు, ఆయన పాట ఓ ధిక్కారం, ఆయన కలం దేనికి లొంగని ఆయుధం, అందుకే నిజాంని 'పిశాచమా ' అని రాసి పాలకులకు ఎదురుగా నిలబడింది. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా చాటి చెప్పింది.జైల్లో వేసినప్పుడు ఆ గోడలే కాగితాలు గా, అక్షర తూటాలు అయి విసిరింది.అంతేకాదు రక్తపుటేరులను ' అగ్నిధార ' గా మలిచి తెలంగాణ ప్రజల కష్టాలను ప్రపంచానికి తెలిసేలా చేసింది.అంతేకాదు ఆయన కలమే మరోవైపు నుంచి శృంగార కవితలు, సినిమా పాటలు రాసి ఔరా అనిపించింది. అలాంటి దాశరథి కృష్ణమాచార్య 1925 జూలై 22న మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడు.1953 లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడిగా జిల్లాల్లో సాహితీ చైతన్యాన్ని నిర్మించాడు.ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా 1977 ఆగష్టు 15 నుండి 1983 వరకు పనిచేశాడు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెలుచుకున్నాడు. అనేక సినిమాలకు గీతాలు రచించి అభిమానుల్ని సంపాదించుకున్నాడు. మీర్జా గాలిబ్ ఉర్దూ గజళ్ళను తెలుగులోకి గాలిబ్ గీతాల పేర అనువదించాడు. తల్లి మీద, తల్లి తెలంగాణ మీద ఆయన రచించిన పద్యాలు ఇప్పటికీ ఎందరికో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి " అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- వనపర్తి జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ కుమార్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 22 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా వనపర్తి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి అని ఆర్థిక ప్రణాళికను కూడా రూపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐ రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఏ బ్యాంక్ అధికారి కూడా ఎప్పుడు మీ యొక్క వ్యక్తిగత సమాచారాన్ని అడగరు అని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే ప్రతి అంశం పట్ల అవగాహన కలిగి ఉండాలని మరియు ముఖ్యంగా ప్రణాళిక బడ్జెట్ ఫైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు మాట్లాడుతూ భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన చాలా





తక్కువగా ఉందని ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఆర్థిక అక్షరాస్యత పట్ల అవగాహన కలిగి ఈ తోటి విద్యార్థులతో మరియు మీ ఇంటి దగ్గర ఉన్నటువంటి ప్రతి ఒక్క వ్యక్తికి కూడా ఈ అంశాల పట్ల తెలియజేయాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రేస్టి డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా అవగాహన కలిగి ఉండాలి అని ఈ తల్లిదండ్రులందరికీ కూడా వీటిని తప్పకుండా నమోదు చేయించాలని తెలియజేశారు.ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తకోట ఎంఈఓ కృష్ణయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆర్థిక అంశాల పట్ల చాలా చైతన్యం కలిగిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులకు బ్యాంకులో లభించే అటువంటి అనేక రకాలు ఖాతాలో ఉపయోగించుకొని భవిష్యత్తులో కూడా ఎడ్యుకేషన్ లోన్స్ ఉపయోగించుకొని అత్యున్నత స్థానాలను అందుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ శశికళ మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా పి ఎం ఎస్ బి వై, పి ఎం జె జె బి వై మీ యొక్క తల్లిదండ్రులకు తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

## పండగల కొనసాగుతున్న బీఆర్ఎస్ .పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాలు

వేములవాడ,జులై 22,(నిజం చెపుతాం)వేములవాడ అర్బన్ మండలం ఎంపీటీసీ పరిధిలో గల చింతలఠాణ,శబాష్ పల్లి, కొడుముంజ గ్రామాలకు సంబందించిన బీ ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అన్ని



స్థానాల్లో విజయ దుందుబి మోగించాలని ఆ దిశగా అందరూ కూడా కష్టపడాలని, బీఆర్ఎస్ పార్టీ వేములవాడ ఇంచార్జ్ చెల్మెడా లక్ష్మి నరసింహ రావు సూచించిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్ని ఎంపిటిసి స్థానాలు, జడ్పిటిసి స్థానం, సర్పంచి స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు,మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు, వైస్ ఎంపీపీ ఆర్సి రావు ,కొమ్మనబోయిన అభిమన్యు యాదవ్,భూమల్ల లక్ష్మణ్, ఉప సర్పంచ్ కొమ్మనబోయిన తిరుపతి, రాజశేఖర్, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ వార్డ్ సభ్యులు పార్టీకి ప్రాణమైన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిదే గెలుపు

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 22 (నిజం చెపుతాం)బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ శ్రీ నారపరాజు రామచంద్ర రావు ఆదేశాల మేరకు నేడు నాగవరం తండాలోని శ్రీనిధి బ్యాంకెట్ హాల్ లో మండల అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలపై మండల స్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది. మండల కార్యశాలకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేస్తూ పోటీ చేయబోయే అభ్యర్థుల ఎంపిక మరియు గెలుపు కోసమై అనుసరించాల్సిన ప్రణాళికను కార్యాశాలలో దిశా నిర్దేశం చేస్తూ పోటీ చేసే బిజెపి అభ్యర్థులు పక్కా ప్రణాళికతో ప్రచారం కొనసాగించి గ్రామాలలో ప్రతి ఇంటిలో ప్రచారంతో సంబంధం లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులుగా ఉన్నారనే విషయాన్ని గుర్తు చేస్తూ బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మద్దతుగా నిలబడాలని ఓటరు మహాశయులను అభ్యర్థించాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అబద్ధపు హామీలు ఉద్దెర గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనాలో మాత్రం పూర్తిగా వైఫల్యం చెంది రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని ప్రభుత్వం రోజువారి అవసరాల నిమిత్తం ప్రతినెల రిజర్వ్ బ్యాంకు అప్పు ఇవ్వకపోతే అడుగు ముందుకు వేయలేని పరిస్థితి రేవంత్ రెడ్డిదని 16 నెలల పాలనలోనే పూర్తిగా ప్రజా వ్యతిరేకతను మూడకట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ఘోర పరాజయం చెందుతుందని జోస్యం చెప్పారు.మండల కార్యశాలలో జిల్లా ఉపాధ్యక్షులు స్థానిక ఎన్నికల మండల ప్రభారీ బండారు కుమారస్వామి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు పోలేమోని బాలరాజ్ ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్ నాయకులు పెద్దబూది రాజేందర్ కొత్త రాజేష్ కొమారి అంజి కాట్రావత్ వెంకటేష్ నాయక్ లక్ష్మీ కాంత్ రెడ్డి చిన్నయ్య యాదవ్ దేశినేని సత్యనారాయణ రావు రాకేష్ రెడ్డి వారాల సంపత్ మంద సోమన్న చింతకాయల అంజి తిరుమలేష్ లక్ష్మారెడ్డి వెంకటేష్ మధుసూదన్ రెడ్డి కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బోయిని పెల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు


చందుర్తి జూలై 22(నిజం న్యూస్): మంగళవారం రోజున చందుర్తి మండల కేంద్రంలో మార్కండేయ దేవాలయ ఆవరణలో మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య ఆధ్వర్యంలో ఘనంగా మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిని పల్లి వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా మార్కండేయ దేవాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వినోద్ కుమార్ ఆయురారోగ్యాలతో



సంతోషంగా ఉండి ఇలాంటి ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సిరికొండ మల్లయ్య, మార్త గంగాధర్, లక్కర్సు మహేష్, బత్తుల శ్రవణ్, గొల్లెం రాజు, బత్తుల వంశీ, చందుర్తి పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలుక దేవరాజం, అడగట్ల శంకర్ నడిగట్ల, అశోక్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 26 నుంచి మోగనున్న పెల్లి బాజాలు..!

వేములవాడ,జులై 22,(నిజం చెపుతాం)తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 26 నుంచి పెళ్లి బాజాలు మోగనున్నాయి, దీంతో ఫంక్షన్ హాళ్లు, వస్త్ర దుకాణాలు,బంగారు షాపులు, కిటకిటలాడుతున్నాయి,గత నెల రోజులుగా గురు మూఢంతో శుభకార్యాలు అనేవి లేవు.అలాగే ఈనెల 24 దాకా ఆషాడం మాసం ఆ తర్వాత శ్రావణం రాగానే తేదీ 26 నుంచి వచ్చే నెల 17 వ తేదీ దాకా మంచి ముహూర్తాలు ఉన్నాయని,



వేద పండితులు చెప్తున్నా రు. ఈ క్రమంలో పిల్లలకు వివాహాలు జరిపించేందుకు తల్లిదండ్రులు సన్నద్ధం అవుతున్నారు.

**పెళ్లికి మంచి ముహూర్తాలు ఇవే..**

**జులై26, 30, 31**

**ఆగస్టు 1, 3, 5, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 17**

**సెప్టెంబర్ 24, 26, 27, 28**

**అక్టోబర్లో1 ,2 ,3 ,4 ,8, 10, 11, 12, 22, 24, 29, 30, 31**

**నవంబర్ 1 ,2 ,7 ,8, 12, 13, 15, 22, 23, 26, 27, 29, 30**

**తేదీల్లో పెళ్లికి మంచి ముహూర్తాలు వున్నాయని, పండితులు చెబుతున్నారు**

**భాద్రపద మాసం ఆగస్టు-21- సెప్టెంబర్ 21 వరకు ముహూర్తాలు లేవు**

# సిపిఎం సీనియర్ నేత విఎస్ కు ఘన నివాళి...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూలై 22:-సిపిఎం సీనియర్ నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్కు సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం కచేరిపేట సుందరయ్య భవన్లో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎం రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు ముందుగా అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వ శేషబాబ్జీ మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబంలో జన్మించిన అచ్యుతానందన్ అసామాన్య నాయకుడుగా, అశేష ప్రజాభిమానం చూరగొన్న ప్రజానేతగా ఎదిగారన్నారు. వున్న ప్రా వాయలార్ అనే సాయుధ పోరాటంలో పాల్గొన్నారని, 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా ప్రజారంజకమైన పాలన అందించారని కొనియాడారు.సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా కమిటీ సభ్యులు కెఎస్ శ్రీనివాస్, ఎం రాజశేఖర్, నగర కన్వీనర్ పలివెల వీరబాబు, రూరల్ కమిటీ సభ్యులు టి నాగేశ్వరరావు, పి రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ 17 ఏళ్ళ వయసులో ఎర్రజెండా చేతపట్టిన అచ్యుతానందన్ కేరళలో తొలితరం కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరని తెలిపారు. సిపిఎం ఏర్పాటు, నిర్మాణంలో తనవంతు పాత్ర పోషించారని, ముఖ్యమంత్రి అయినా అతి సామాన్యమైన జీవితం గడిపారని తెలిపారు. 7సార్లు కేరళ అసెంబ్లీకి ఎన్నికైన అచ్యుతానందన్ 3 సార్లు ప్రధాన ప్రతిపక్ష నేతగా వ్యవహరించారని, 101 సంవత్సరాలు జీవించిన అచ్యుతానందన్ ప్రజాసేవలో ధన్యజీవిగా చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజ్ కుమార్, నగర కమిటీ సభ్యులు కె. సత్తిరాజు, మలక వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, రూరల్ కమిటీ సభ్యులు టి రాజా లతో పాటు చంద్రమళ్ళ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, యు. సత్యనారాయణ, మంజన్, సింహాచలం, అనపర్తి ఏడుకొండలు, ఆదర్శ్, జై రాం , టి రాణి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం వ్యభిచార గృహ నిర్వాహకురాలుని అరెస్ట్ చేయాలి



**- జిల్లా ఎస్పిని కోరిన ఐద్వా, మహిళా సంఘాల ఐక్య వేదిక**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూలై 22: -పెద్దాపురంలో వ్యభిచార గృహం నిర్వహిస్తూ, బాలికలను, మహిళలను ట్రాప్ చేసి ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి వారిని బలవంతంగా వ్యభిచారంలోకి దింపుతున్న భారతిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి జిల్లా ఎస్పిని కలిసి కోరారు. మంగళవారం మహిళా సంఘాల ఐక్య వేదిక సభ్యులు ఎస్ పి కార్యాలయంలో జిల్లా ఎస్పిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో వచ్చిన కధనాలను ఎస్పి దృష్టికి తీసుకువెళ్లారు. వీటిపై ఎస్పి స్పందించి విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని, బాధితురాలకు నష్ట పరిహారం, పునరావాసంపై జిల్లా కలెక్టర్కి వ్రాస్తామని హామీ ఇచ్చారు. భారతి తనను నిర్భందించి, తన బిడ్డను కిడ్నాప్ చేసి తనతో బలవంతంగా వ్యభిచారం చేయించిదని కంప్లైంట్ ఇచ్చిన బాధిత మహిళ పిర్యాదుపై తక్షణమే కేసు కట్టి భారతిని అరెస్ట్ చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి, డిమాండ్ చేసారు. వ్యభిచార గృహ నిర్వాహకురాలు భారతికి సహకరించిన పోలీస్లను వెంటనే విధులనుండి తొలగించాలని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని బాధితురాలికి తగిన రక్షణ కల్పించాలని ఐక్యవేదిక నాయకులు కోరారు. బాధిత మహిళకు పునరావాసం కల్పించాలని కోరారు. ఐక్య వేదిక నాయకులు మంగాదేవి, వెంకటలక్ష్మి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జి భూలక్ష్మి ఎస్పిని కలిసిన వారిలో ఉన్నారు.

# శ్రావణ మాసఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయండి

**- భక్తులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా సదుపాయాలు ఏర్పాటు చేయండి.**


**-సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు.:-**





ఆదోని/జూలై 22 (నిజం న్యూస్ ) శ్రావణ మాసం ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు సమకూర్చేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సూచించారు. మంగళవారం కౌతాళం మండలంలోని ఊరుకుంద గ్రామంలో శ్రీ ఈరన్న స్వామి దేవస్థాన ప్రాంగణాన్ని సందర్శించిన ఆయన, 2025 శ్రావణ మాస ఉత్సవాల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, జూలై 25 నుండి ఆగస్టు 23 వరకు జరిగే ఉత్సవాల్లో భారీగా భక్తులు వచ్చే అవకాశముండటంతో త్రాగునీరు, విద్యుత్, శానిటేషన్, పార్కింగ్, బారికేడ్లు, బస్సు సదుపాయాలు తదితర ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల ఆరోగ్య భద్రత కోసం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు పటిష్టంగా అమలు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాలు, నిఘా బలగాలు తగిన స్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్సవ సమయంలో ఎంఆర్పి ధరలకు మించి విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూశాఖ అధికారులను హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, శ్రావణమాస ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయ రాజు, తహశీల్దార్ రజినీకాంత్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పీ 4 లీడ్ సర్వేకు ప్రజలు సహకరించాలి: అదనపు కమిషనర్ సుధాకర్....



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జులై 22 : పేదరిక నిర్మూలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పి4 కార్యక్రమంలో భాగంగా కాకినాడ నగరంలో 1500 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ కె.టి సుధాకర్ పేర్కొన్నారు.నగర పాలక సంస్థ కార్యాలయం నుండి నగరంలో గల సచివాలయ సిబ్బందితో అదనపు కమీషనర్ సుధాకర్ టెలికాన్ఫరెన్సు నిర్వహించి పి4 లీడ్ పై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పి4 కార్యక్రమం పై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు. సచివాలయ పరిధిలో ఉన్న ప్రతి కుటుంబని కలిసి ప్రభుత్వం నుంచి అందుతున్న ఇంటింటికి కుళాయి, విద్యుత్తు కనెన్లు, దీపం-2, రేషన్ సరుకులు, ఇతర సదుపాయాలు, సామాజిక పించను సక్రమంగా అందుతున్నాదా... తల్లికి వందనం, విద్యార్థి మిత్ర కిట్లు, ఇతర సంక్షేమ పథకాల వివరాలను ఏ విధంగా నమోదు చేయాలో టెలికాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ కె.టి సుధాకర్ మాట్లాడుతూ కాకినాడ నగరంలో 1500 బంగారు కుటుంబాలను నగర పాలక సంస్థ ఉద్యోగులు దత్తతను తిసుకొవడం జరిగిందని వివరించారు. అందరూ ఉద్యోగుస్తులతో పాటు సమజంలో ఉన్నత స్థితిలో ఉన్న వారు కూడా ముందుకు వచ్చి దత్తతను స్వీకరించాలని సూచించారు. పి4 లీడ్ సర్వేకు వచ్చే సచివాలయ ఉద్యోగులకు ప్రజలు సహకరించి సమాచరం అందించాలని అదనపు కమీషనర్ సుధాకర్ కోరారు. ఈ సమావేశంలో డిప్యూటి కమీషనర్ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# శాసనసభ్యులు వనమాడి కొండబాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తూరు మదీనా మసీదు నూతన కార్యవర్గం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జులై 22 :- కాకినాడ రామకృష్ణారావుపేట ఇస్మాయిల్ వీధి కొత్తూరు మసీదు నూతన కార్యవర్గం ఎన్నుకోబడినది. జమాత్ పెద్దలు యువకులు అందరి సమక్షంలో శాంతియుతంగా మదీనా మసీద్ నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ఎండి షరీఫ్ కుతుబ్దిన్, కార్యదర్శి అబ్దుల్ రహమాన్ ఖాన్, ట్రెజరర్ హాజీ షేక్ అహ్మద్ వలిసా, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎండి రఫీ యుద్దీన్, షేక్ బాబ్జి, షేక్ సాహెబ్ జానీ, షేక్ కౌసర్, ఎండి అలీషా, షేక్ షాజహాన్, ఎండి అబ్దుల్ గాలిబ్, షేక్ హుస్సేన్ బాబ్ జీ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. నూతన కార్యవర్గం మంగళవారం కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ని మర్యాదపూర్వకంగా కలిసారు. నూతన కార్యవర్గాన్ని శాసనసభ్యులు కొండబాబు అభినందించారు.ఈ కార్యక్రమంలో




మైనారిటీ నాయకులు ఎండి ఖాన్, ఎస్.కె రహీం, ఎండి ఆన్సర్, తదితరులు పాల్గొన్నారు.

# టీ యూ డబ్ల్యూ జే,ఐ జే యు పెద్దపల్లి జిల్లా కమిటీలో..ఖని సీనియర్ జర్నలిస్టులకు చోటు..

రామగుండం జూలై 22, (నిజం న్యూస్) టియూడబ్ల్యుజే,ఐజేయు పెద్దపల్లి జిల్లా కమిటీలో ఖని' సీనియర్ జర్నలిస్టులకు చోటు దక్కింది.జిల్లా ఎథిక్స్ కమిటీకో..కన్వీనర్లుగా సీనియర్ జర్నలిస్ట్ పందిళ్ళ శ్యాంసుందర్,కె.ఎస్ వాసులను ఏకగ్రీవంగా.. ఎన్నికున్నారు.జిల్లా ఎన్నికలలో కీలక పాత్ర వహించిన దబ్బెట శంకర్ ను,కార్యవర్గ సభ్యులుగా.. నియమించారు.పెద్దపల్లి జిల్లా యూనియన్ అధ్యక్షులు మల్లావర్జుల వంశీ,విద్యానంద్,ప్రధాన కార్యదర్శి నారాయణ, దాసు అశోక్ జిల్లా కమిటీలను ప్రకటించారు. పెద్దపల్లి జిల్లా కమిటీ లో నియమించి నందుకు,జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్,ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ తో పాటు,జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.



# తుప్పడగడ్డ తండా గ్రామ పంచాయతీ పరిధిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గొర్రెల మందపై కుక్కల దాడి

జడ్చర్ల జూలై 22, (నిజం చెపుతాం) గొర్రెల మందపై కుక్కలు దాడి చేయగా 30 గొర్రెలు మృతిచెందాయి. మరో 15 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. ఈ ఘటనతో రైతుకు సుమారు నాలుగు లక్షల రూపాయలకి పైగా ఆర్థిక నష్టం వాటిల్లింది.తుప్పడగడ్డ తండాకు చెందిన లష్కర్ నాయక్కు చెందిన సుమారు 70 గొర్రెలను, సోమవారం రాత్రి ఎప్పటిలాగే గ్రామ సమీపంలోని దొడ్డిలో కట్టేసి ఇంటికి వెళ్ళాడు.మంగళవారం తెల్లవారుజామున లష్కర్ నాయక్ గొర్ల మంద వద్దకు వెళ్లి చూసే సరికి, కుక్కలు దాడి చేసి 30 గొర్రెలను చంపి, మరో 15 గొర్రెలను తీవ్రంగా గాయపరిచిన దృశ్యం కనిపించింది. ఈ దృశ్యం చూసి లష్కర్ నాయక్ తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు. తండావాసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత గొర్రెలను,గాయపడిన గొర్రెలను వేరు చేసి పరిశీలించారు గొర్రెల మంద పై కుక్కల దాడి ఘటన తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులను ఘటనా స్థలానికి పంపించారు. ఆ తరువాత లష్కర్ నాయక్ ఫోన్ మాట్లాడి పరామర్శించారు. రైతుకు వెంటనే ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరారు. అలాగే తన తరపున 25,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ నాయకుల ద్వారా రైతుకు అందించారు. రైతును పరామర్శించినవారిలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, సర్పంచ్ల సంగం రాష్ట్ర కార్యదర్శి ప్రనిల్ చందర్, గ్రామ మాజీ సర్పంచ్ రవి నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శంకర్ నాయక్, ఇంతియాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్ట సభలలో రిజర్వేషన్ లు కల్పించాలి.

జడ్చర్ల జులై 22 (నిజం చెపుతాం) మండల విద్యావనరుల కేంద్రంఆవరణలోబీసీ జాగృతి సేనముఖ్యనాయకుల సమావేశం లోబీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులుబూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికిముందడుగేసిన రాష్ట్రప్రభు త్వానికి రాజకీయాలకతీ తంగా తెలుగు రాష్ట్రాల్లోని లోక్ సభ, రాజ్యసభ సభ్యులందరు మద్దతుగా పార్లమెంట్ లో తమ గొంతు కను వినిపించాలని, పార్లమెంటు సభ్యులు ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తమ ఇండియా కూటమి లోక్ సభ,రాజ్యసభ సభ్యులతో కలిసి ప్రస్తుతం నడుస్తున్న వర్షాకాలం పార్లమెంటు సమావేశాలలో కేంద్ర ప్రభుత్వం 50శాతం సీలింగ్ విధానాన్ని రద్దుచేసిపార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బీసీలకు 60 శాతం రిజర్వేషన్లు కల్పించేలా ఒత్తిడి తేవాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ఓట్ల కోసం ఒకపక్క బీజేపీ జాతీయ నాయకులు బీసీ జపం చేస్తుంటే బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు రామచంద్ర రావు 42 శాతం రిజర్వేషన్ బిల్లు చెల్లదని తెలంగాణ రాష్ట్రాన్ని షెడ్యూల్ 9లో చేర్చడానికి చిక్కులు ఉన్నాయని అంటున్నారని, ఆ చిక్కులను పార్లమెంటు సాక్షిగా తొలగించే నైతిక బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై లేదాఅని ప్రశ్నించారు. అగ్రకుల దుర హంకారంతో బీసీ



రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడితే రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగం పేట్ శేఖర్, రైతు సంఘము జిల్లా అధ్యక్షులు గోపాల్, జిల్లా నాయకులు మాచారం శ్రీనివాస్, కట్ట మురళి, మండల కార్యదర్శులు సురభి రఘు, చెన్నయ్యముదిరాజ్పట్టణ. అధ్యక్షులు శివరాములు,. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జి.ఎం కాలనీలో.. బోరుబావి పనులను ప్రారంభించిన సింగరేణి అధికారులు..

రామగుండం జులై 22, (నిజం న్యూస్) ఆర్జీ.వన్ ఏరియాలోని గోదావరిఖని జి.ఎం కాలనీలో..సింగరేణి ఆధ్వర్యంలో.. మంగళవారం రోజున,బోరు బావి పనులను సివిల్ డిపార్ట్మెంట్ ఎస్.ఈ వసంత కుమార్ ప్రారంభించారు.నీటి ఎద్దడి తీర్చాలని కాలనీవాసులు జి.ఎం లలిత్ కుమార్ ను కోరగా వెంటనే స్పందించిన ఆయన,బోరు బావని మంజూరు చేశారు.బోరు బావిని మంజూరు చేసిన, జి.ఎం లలిత కుమార్ కు,ఎస్.ఈ వసంత కుమార్ కాలనీ పెద్ద మనుషులకు కాంగ్రెస్ పార్టీ,జీ.ఎం కాలనీ అధ్యక్షుడు గుండబోయిన సదన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రయాణికుల సౌకర్యార్థం సిపిఐ ధర్నా





**- ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బజార్ రైల్వే ప్లాట్ ఫామ్ ఏర్పాటు కోసం రేపు జూలై 23 న భగత్ సింగ్ విగ్రహం దగ్గర సిపిఐ ధర్నా**

**- ప్రయాణికుల బాధలను సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించిన సిపిఐ బృందం**

మహబూబాబాద్, జులై, 22, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్( నిజాం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్త బజార్ ప్రయాణికుల సౌకర్యార్థం వెంటనే ప్లాట్ ఫామ్ ను నిర్మించాలని నేడు కొత్త బజార్ ప్రయాణికుల బాధను సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి ఆధ్వర్యంలో సిపిఐ బృందం పరిశీలించారు ఈ సందర్భంగా బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ కొత్త బజారు నుండి రైల్వే ప్రయాణం చేయడానికి వస్తున్న ప్రజలకు నాలుగవ ప్లాట్ఫామ్ లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నాలుగవ ప్లాట్ ఫామ్ ను నిర్మించాలని కోరారు ముఖ్యంగా కొత్త బజార్ ప్రయాణికులకు ఇబ్బందులు కాకుండా ప్లాట్ఫాం నిర్మించాలని కోరుతూ రేపు ఉదయం 10 గంటలకు స్థానిక భగత్ సింగ్ విగ్రహం దగ్గర సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు బి అజయ్ సారధి రెడ్డి తెలిపారు ప్రయాణికులు వృద్ధులు వికలాంగులు ప్లాట్ఫామ్ లేక ప్రయాణం కోసం వచ్చిన వారు ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్లాట్ఫామ్ నిర్మించాలని అన్నారు ఈ సందర్భంగా స్వయంగా కొత్త బజార్ ప్రయాణికులు పడుతున్న బాధలను పరిశీలించారు రైల్వే అధికారులు స్పందించి వెంటనే ముందుగా ప్లాట్ ఫామ్ నిర్మించి కొత్త బజార్ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ రేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వీరవెల్లి రవి గాదం శ్యాంప్రసాద్ యాదవ్ డోనికెని రమేష్ వంగూరి నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంక్షేమం, వేతనాల పెంపు పై నిర్లక్ష్యం వీడి,తొందరగా నిర్ణయం తీసుకోండి



రామగుండం జూలై 22, (నిజం న్యూస్) రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ప్రభుత్వం తో మాట్లాడి అమలు కు కృషి చేయాలిఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్సింగరేణి కాలరీస్ లో పని చేస్తున్న దాదాపు ముప్పై వేల మంది కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన జీవితాలు అందించేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి చేసి మాట్లాడి వారి సంక్షేమం,వేతనాల పెంపు పై నిర్లక్ష్యం వీడి తొందరగా నిర్ణయాలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ను సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ కోరారు.మంగళవారం ఆయన సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2ఏ ఇంక్లైన్ రోడ్డు క్లీనింగ్ కార్మికుల తో కలిసి వారి సమస్యలను తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ... సింగరేణి లో గత ఇరవై సంవత్సరాల పైగా దాదాపు ముప్పై వేల మంది కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు.కేవలం డి.ఎ పెంపు పై ఆధారంగా పది ఇరవై రూపాయలు మాత్రమే పెంచి వేతనాలు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కనీస వేతనాలు పెంచాలని ఏఐటియుసి గత ఎప్రిల్ లో కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని,రెండు మూడు సార్లు వేతనాలు,ఇతర సౌకర్యాలు కల్పించాలని యూనియన్లతో చర్చలు జరిపారు కానీ, ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు తగిన విధంగా కృషి చేయడం లేదని,ఆయన అన్నారు.మార్కెట్లో నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెరిగాయని,వారికి వచ్చే వేతనాలు సరిపోవడం లేదని,అదేవిధంగా వారికి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని ఆయన అన్నారు.కనీస వేతనం 26 వేలు చెల్లించాలని అన్ని కార్మిక సంఘాలు పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్న పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు.కాంట్రాక్టు కార్మికులు అతి తక్కువ వేతనం తో ఎట్లా బతుకుతారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ప్రభుత్వం పై ఒత్తిడి చేసి సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కు,కనీస వేతనాల పెంపు తో సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# దాతలు దయ చూపండి ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టండి

**- బ్రెయిన్ స్ట్రోక్ వల్ల పక్షవాతం వచ్చి కోమాలో ఉన్న కొత్తపల్లి నరేష్...**

**- ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు...**

**- ఇంటి పెద్ద కుప్పకూలడంతో ఏం చేయలేని దుస్థితి...**

**- మానవతా వాదులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ అధికారులు, రాజకీయ ప్రముఖులు ఎవరైనా ఆదుకుంటారేమో అని ఎదురుచూపులు...**



గోవిందరావుపేట ప్రతినిధి జులై 22 (నిజం చెబుతాం) గోవిందరావుపేట మండల కేంద్రంలోని తారకరామ కాలనీకి చెందిన కొత్తపల్లి నరేష్, తండ్రి: వెంకులు, అనే వ్యక్తికి ఇద్దరు పిల్లలు, తండ్రి లేడు, భార్య, తల్లి తన మీదనే ఆధారపడతారు. రోజు కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే ఇంటి పెద్దకు ఆపదొచ్చింది. బ్రెయిన్ స్ట్రోక్ వల్ల మెదడులో మచ్చ వచ్చి నిమ్స్ లో చికిత్స తీసుకున్నాడు. పక్షవాతంతో గత ఇరవై ఐదు రోజుల నుండి కోమాలో ఉన్నాడు. నిమ్స్ నందు వైద్యం చేయించుకున్నాక, పక్షవాతం తగ్గాలంటే ఫిజియోథెరపీ చేయించాలని చెప్పగా చేతిలో చిల్లిగవ్వ లేక ప్రైవేట్ వైద్యశాల యందు వైద్యం చేయించుకోలేని నిస్సహాయ స్థితిలో కొత్తపల్లి నరేష్ భార్య కొత్తపల్లి లావణ్య, తల్లి, కూతురు దాతలు ఎవరయినా తమకు సహాయం చేయండి అని వేడుకుంటున్నారు. గత ఇరవై ఐదు రోజుల నుండి స్పృహలో లేక కోమాలో ఆస్పత్రులకు వెళ్దాం అనుకున్న చేతిలో చిల్లిగవ్వ లేని దీన స్థితిలో ఉన్నారు. ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించే ఆర్థిక స్తోమత వాళ్ళ దగ్గర లేదని, ఎవరైనా దాతలు, మానవతా వాదులు, ప్రభుత్వ అధికారులు, పాలకులు స్పందించి సహాయం చేయాలని, దాతలు కూడా ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించి ఒక నిండు ప్రాణాన్ని నిలబెట్టి, పేద కుటుంబాన్ని ఆదుకోవాలని నరేష్ భార్య లావణ్య దాతలను వేడుకుంటుంది.

**వారి బ్యాంకు వివరాలు...**

కొత్తపల్లి లావణ్య,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గోవిందరావుపేట బ్రాంచ్, ఖాతా నెంబర్ 35332474306, ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్: ఎస్.బి.ఐ.ఎన్.0003769, ఫోన్ పే నెంబర్ 9515384868, ద్వారా దాతలు సహాయం అందించాలని కోరుతున్నారు.

# గోదావరి నది జలాల నుండి ఒక్క నీటి చుక్క బొట్టును కూడా వదులుకోం





**- బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం ప్రతిపాదనను విరమించుకోవాలి**

**- బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా ఇన్చార్జ్ కోగిల మహేష్**

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 22(నిజం చెపుతాం ఏటూరు నాగారం)బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మరియు మాజీ ఎంపీ బాల్క సుమన్ వాసుదేవరెడ్డి శరత్ చంద్ర సూచనల మేరకు ఈరోజు ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా విద్యార్థి విభాగం ఇంచార్జ్ కోగిల మహేష్ మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం అక్రమంగా నిర్మానం చేయాలనుకుంటున్న బనకచర్ల ప్రాజెక్టు పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కోగిల మహేష్ మాట్లాడుతూ గోదావరి నీటిలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోవడానికి తెలంగాణ బిడ్డలు ఎవరు సిద్ధంగా లేరని ఆ సందర్భం వస్తే తెలంగాణ ఉవ్వెత్తున ఎగసిపడుతుందని కోగిల మహేష్ తెలిపారు..రేవంత్ రెడ్డి కేవలం తెలంగాణను, తెలంగాణ నీటిని భూములను, వనరులను అమ్ముకోవడమే పనిగా పెట్టుకున్నారని దాని కోసం ఎంతటి నీచనికైనా దిగజారడానికి సిద్ధంగా రేవంత్ రెడ్డి ఉన్నారని కోగిల మహేష్ తెలిపారు చంద్రబాబు నాయుడుకి వంత పాడడమే రేవంత్ రెడ్డి యొక్క ప్రధమ కర్తవ్యంగా ఉందని గురు శిష్యుల కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని కోగిల మహేష్ తెలిపారు...200 టీఎంసీల నీటిని అక్రమంగా ఏపీ ప్రభుత్వానికి ధారాధత్వం చేయడానికి రేవంత్ రెడ్డి మరియు మంత్రిమండలి గొర్రెల తల ఊపడానికి సిద్ధమవుతున్నారని దానిని అడ్డుకోవడానికి విద్యార్థులు కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం మెదలు వంశీ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ముందుకు కదలాలని కోగిల మహేష్ విద్యార్థులకు తెలిపారు .. కనక చర్ల ప్రాజెక్టు అక్రమ నిర్మాణ ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం తిరస్కరించాలని లేకపోతే రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సమాజం ముఖ్యంగా విద్యార్థులు అందరం ఏకమై ప్రభుత్వానికి విద్యార్థుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఏటూరునాగారం మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, జిల్లా నాయకులు కావేరి చిన్ని కృష్ణ, కుమ్మరి చంద్రబాబు, కాళ్ళ రామకృష్ణ, మాదరి రాంబాబు, దేపాక శ్రీరామ్, మాదిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.....

# జ్యోతి విలేకరీ పోలేపల్లి కృష్ణకు ఉత్తమ విలేకరి అవార్డు

**- అవార్డు అందజేసిన హెూలీ ప్రిన్స్ ఫౌండేషన్, కె బి ఎస్ మాతృదేవోభవ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కొమ్ము ప్రవీణ్ కుమార్**



జడ్చర్ల జులై 22, (నిజం చెపుతాం) జడ్చర్ల నియోజకవర్గ జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక ఇన్చార్జిగా పనిచేస్తున్న జ్యోతి విలేఖరి పోలేపల్లి కృష్ణ కుహూ ఉత్తమ విలేకరి అవార్డును అందజేశారు. సోమవారం హైదరాబాదులోహెూలీహెూప్రిన్స్ ఫౌండేషన్, కె బి ఎస్ మాతృదేవోభవ స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు కొమ్మ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేస్తూ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల లో సేవా భావంతో పనిచేస్తున్న వారికి ఉత్తమ సేవా పురస్కారాలు అందజేయడం జరిగింది. అందులో భాగంగా జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన జ్యోతి విలేఖరి పోలేపల్లి కృష్ణ కొంతకాలంగా మీడియా రంగంలో ఉంటూ అధికారులకు, రాజకీయ నాయకులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను అధికారులకు, నాయకులకు చేరవేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ తనకున్న సమయంలో సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నందుకు గాను హెూలీ ప్రిన్స్ ఫౌండేషన్, కెపిఎస్ మాతృదేవోభవ స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులు కొమ్ము ప్రవీణ్ కుమార్ జ్యోతి విలేఖరి పోలేపల్లి కృష్ణకు ఉత్తమ విలేకరి అవార్డును సోమవారం హైదరాబాదులో అందజేశారు. ఉత్తమ విలేకరి అవార్డు అందుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజా సమస్యలపై తన వంతు పోరాడుతానని తెలియజేశారు.

# బోనాల ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్

జడ్చర్ల జూలై 22, (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపల్ పరిధిలో 7వ వార్డు గణేష్ నగర్ లోని దుర్గామాత దేవాలయంలో 7వ వార్డు కౌన్సిలర్ గుండు ఉమాదేవి ఆహ్వానం మేరకు బోనాల ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నరసింహులు మరియు కౌన్సిలర్ కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు వెంకటేష్, కోవూరు కృష్ణారావు మరియు కాలనీ వాసులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జడ్చర్ల ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగింది. అని తెలియజేశారు



# వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన బిట్స్ విద్యార్థి



జయశంకర్ భూపాలపల్లి, ప్రతినిధి (నిజం చెపుతాం) జులై 22: స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి.రూపశ్రీ కి వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి సాధించినట్లు స్థానిక ప్రిన్సిపాల్ ఎన్.రాజేష్ కుమార్ వెల్లడించారు. మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, ప్రజల సైంటిస్టు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం గారి పదవ వర్ధంతిని పురస్కరించుకొని, భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు జెడ్పిహెచ్ఎస్ భూపాలపల్లి నందు మంగళవారం రోజున లీడ్ ఇండియా గ్లోబలైజేషన్ వారి సహకారంతో నిర్వహించిన వ్యాసరచన పోటీలు "నివాసయోగ్యమైన భూగోళ పరిరక్షణ" అనే అంశంలో బాలాజీ విద్యార్థిని ద్వితీయ బహుమతి సాధించిందని తెలియజేశారు. అలాగే జూలై 27 ఆదివారం నాడు బాలవికాస, ఫాతిమా నగర్, కాజీపేట లో జరిగే ప్రభుత్వ కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు మరియు బహుమతులు తెలంగాణ రాష్ట్ర మంత్రులు, కలెక్టర్ లు, అతిధులచే అందజేయ బడతాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థినికి మండల విద్యాశాఖ అధికారి అజ్మీర దేవా నాయక్ అభినందిస్తూ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలి

**- ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్ )**

బయ్యారం :జూలై.22.(నిజం చెపుతాం)ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం మంగళవారం బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ పాపయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ళ రమేష్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు విష జ్వరాలు డెంగ్యూ మలేరియా తదితర రోగాలతో ఏజెన్సీ ఆదివాసి గిరిజన పేద ప్రజలు రోగాలబారినపడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు వాటి నుండి కాపాడాలని. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో వైద్య పరీక్షలు మందులు సిబ్బంది అరకొరా సౌకర్యాలతో ప్రభుత్వ ఆసుపత్రులు నడుస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ వైద్యశాలలో సరైనటువంటి వైద్యం అందకపోవడంతో పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యానికి వెళితే విచ్చలవిడి ఫీజుల దోపిడీ జరుగుతుంది. పేద ప్రజలు వైద్యం చేసుకోలేని దుస్థితి కొనసాగుతుంది. కానీ ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. మండల కేంద్రాల్లో ఉన్నటువంటి ప్రభుత్వాసుపత్రులలో అన్ని రకాల టెస్టులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఖాళీగా ఉన్న డాక్టర్స్ సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, ప్రైవేటు ఆసుపత్రులలో విచ్చలవిడి ఫీజుల దోపిడిని అరికట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో దోమల బెడద నుండి కాపాడటానికి ఫాగింగ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే దశలవారి ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు తుడుం వీరభద్రం భట్టు చైతన్య పాపయ్య గౌని భద్రయ్య గుడిబోయిన రమేష్, శ్రీనివాస్ ,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కార్యాలయంలో జాబ్ మేళా

**- 300 మెషిన్ ఆపరేటర్ పోస్టులకు ప్రకటన**



మహబూబాబాద్,జూలై.22, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజాం న్యూస్ )మహబూబాబాద్ జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు తెలియజేయునది ఏమనగా, భారతదేశంలోని రెండవ అతిపెద్ద కోర్ స్పన్ యార్న్ తయారీ(%జు%) సంస్థ అయిన సీతారామ్ స్పిన్నర్స్ ప్రై. లిమిటెడ్ కంపెనీలో 300 మెషిన్ ఆపరేటర్ పోస్టులు భర్తీ చేయుటకు నిర్మాణ్ సంస్థ వారు తేదీ: 24 జూలై 2025 జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు సీతారామ్ స్పిన్నర్స్ ప్రై. లిమిటెడ్ హైదరాబాద్ లోని మేడ్చల్ సమీపంలోనిలి తునికి ఖల్సా, సిద్దిపేట జిల్లాలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కర్మాగారాన్ని కలిగి ఉందని, ఎస్.ఎస్.సి, ఇంటర్ విద్యార్హతతో లేదా ఎటువంటి విద్యార్హత లేకున్నా 18 నుండి 40 సంవత్సరాల వయసు కలిగి ఉచిత భోజనం, వసతి తో ఉపాధి కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ అభ్యర్థులు నిర్మాణ్ సంస్థ, 6వ అంతస్తు, ఆఫీస్ నం. 608, మినర్వా కాంప్లెక్స్, %ాణ% రోడ్, సికింద్రాబాద్ ఉదయం 10:30 – మధ్యాహ్నం 3:00 వరకు జరిగే జాబ్ మేళా పాల్గొనాలని పేర్కొన్నారు. ఇతర సమాచారం కొరకు ఫోన్ నెం. 9063173935 / 9063173934 / 7337459857 లలో సంప్రదించి వివరాలు పొందవచ్చునని తెలిపారు కావున, ఈ అవకాశాన్ని మహబూబాబాద్ జిల్లా అభ్యర్థులు వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు .

# పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయం



తొర్రూరు జూలై22 (నిజం చెప్పుతాం) ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు నాన్న,పెద్దనాన్న ఫౌండేషన్ చైర్మన్, తొర్రూరు మాజీ సర్పంచ్ ధారావత్ రాజేష్ నాయక్ మంగళవారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలకు సుమారు రూ.10 వేల విలువగల సౌండ్ బాక్స్,దుబ్బ తండా (బంజార నగర్) డిఎన్ టిపిఎస్ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు,సిఆర్పి కల్పన స్కూల్ బ్యాగులను ఎంఈఓ బుచ్చయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా బుచ్చయ్య, రాజేష్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడపడానికి స్వచ్ఛంద సంస్థల కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన,విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు పాటుపడటం ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల హెచ్ఎం లు ఓరుగంటి చైతన్య, సరిత,ఉపాధ్యాయుడు ఇట్టే ప్రేమ్ చందర్ రెడ్డి, సునీత, ప్రవీణ్, శిరీష, సతీష్, అంగన్వాడీ టీచర్ ఫిరోజా, ఆయా సోమీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల రాష్ట్ర బంద్ కు టీ పి టి ఎఫ్ సంపూర్ణ మద్దతు..




రామగుండం జూలై 22, (నిజం న్యూస్) రాష్ట్ర బంద్ కు ప్రైవేటు టీచర్స్ అండ్ లెక్చరర్స్ స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలి ఆవుల రాజేష్ యాదవ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుజూలై 23నవిద్యార్థి సంఘాల రాష్ట్రబంద్ కు టి పి టి ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం,టి పి టి ఎఫ్ పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.జిల్లా అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ మాట్లాడుతూ...ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం,రేపు అనగా..బుధవారం రోజున,విద్యార్థి సంఘాల తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ,జిల్లాలోని ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు,లెక్చరర్స్, స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని మన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని ఉపాధ్యాయులకు రాజేష్ యాదవ్ దిశా నిర్దేశం చేశారు.

# జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తొర్రూరు జూలై22 ( నిజం చెప్పుతాం) మండలంలోని గుర్తూరు గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మెడికేర్ హాస్పిటల్ సహకారంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో వైద్యాధికారి డాక్టర్ నరేష్ రక్తపోటు, షుగర్,సంబంధిత వ్యాధుల పరీక్షలు నిర్వహించి 170 మందికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెయిన్ కోఆర్డినేటర్ జై.శైలజ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఉచిత వైద్య సేవలు ఉపయోగపడుతుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది లు కిరణ్, రాము, శ్రీకాంత్,యాకయ్య, జన వికాస కోఆర్డినేటర్ లు శైలజ,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు రేషన్ కార్డు ఎంతో కీలకం...

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు.**
**- రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.మంత్రి సీతక్క**





ఏటూరునాగారం(ములుగు) జులై22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మగళవారం ప్రజా పాలన ప్రగతి పథంలో భాగంగా ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూర్ నాగారం, కన్నాయి గూడెం, మంగపేట మండల కేంద్రాల్లో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ తాడ్వాయి మండలంలో 6 వందల నూతన రేషన్ కార్డులను అందించడమే కాకుండా మరో పదకొండు వందల కార్డులను మార్పిడి చేసి పంపిణీ సిద్ధంగా ఉంచామని తెలిపారు. 2013 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రతి ఒక్కరికి కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో ఆహార భద్రత చట్టం తీసుకురావడం జరిగిందని, గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలు కడుపునిండా తిండి తినలేక పోవడానికి గ్రహించి నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. మన రాష్ట్రంలో పండించిన సన్న వడ్లకు 5 వందల రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా ఇక్కడ పండించిన సన్నబియ్యాన్ని ధనవంతుడు తింటున్న విధంగానే పేదలు తినాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను మహిళల పేరున్నే అందిస్తున్నామని, వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. గతంలో ప్రైవేటు రంగాలలో రుణాలు పొందిన మహిళలు వడ్డీల పై వడ్డీలు కట్టి ఆర్థికంగా నష్టపోయారని, అలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మహిళలకు రుణాలు ఇవ్వడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదల ఆందోళన చెందవద్దని, దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిక్షత తో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు.మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు..ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేనీ, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, డి సి ఓ సర్దార్ సింగ్, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి బ్యాంక్ నూతన శాఖల ప్రవేశ ప్రాంగణాలను ప్రారంభించిన మంత్రి సీతక్క

**- టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు.**





ములుగు జిల్లా ప్రతినిధి జూలై 22( నిజం చెపుతాం ఏటూరు నాగారం)ములుగు జిల్లా ఏటూరునాగరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ యొక్క నూతన శాఖల ప్రవేశ ప్రాంగణాలను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మరియు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా ఇక్కడ నూతన భవనం లోకి రావడం సంతోషంగా ఉందని, డిసిసిబి ఏర్పడిన నుండి ఇప్పటివరకు బ్యాంకులను లాభాల బాటలో తీసుకెళ్తున్నామని, 2024- 25 సంవత్సరానికి గాను ఉమ్మడి జిల్లా డిసిసిబి బ్యాంకులు 2వేల 296 కోట్ల రూపాయల పైచిలుకు లాభాలతో ముందుకు వెళ్తున్నామనీ, ములుగు మున్సిపాలిటీ మరియు ఏటూరునాగరం చుట్టుపక్కల ప్రాంతాల ఖాతాదారులకు మరియు రైతులకు వ్యవసాయ రుణాలు, కర్షక మిత్ర రుణాలు, బంగారు రుణాలు, విద్యా రుణాలు ఇస్తున్నామని రాబోయే రోజుల్లో బ్యాంక్ సేవలు మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఎ చిత్ర మిశ్రా, డిసిఓ సర్దార్ సింగ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రవి చంద్ర, మార్కెట్ చైర్మన్ రేగ కళ్యాణి, సీఈఓ వజీర్ సుల్తాన్, బ్యాంక్ డైరెక్టర్లు మాడుగుల రమేష్, కాకరాల హరిప్రసాద్, దొంగల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కొండా నరేందర్, పాక్స్ చైర్మన్లు కునూరు అశోక్, తోట రమేష్, పులి సంపత్, సత్తిరెడ్డి, కుమార స్వామి, ఎల్లారెడ్డి, డిసిసిబి జీఎం ఉషా శ్రీ, డీజీఎం అశోక్, ఏజీఎం స్రవంతి బ్యాంకు సిబ్బంది, సొసైటీ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు సరస్వతి నిలయాలు.నిరుద్యోగ యువత అన్ని రకాల పుస్తకాలు చదివి ఉద్యోగ అవకాశాలు మంత్రి సీతక్క...



ఏటూరునాగారం(ములుగు)జులై22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: నిరుద్యోగ యువతీ యువకులు జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలు పొందేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహద పడతాయని, గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, అదనపు కలెక్టర్ మహేందర్ జీల తో కలిసి జిల్లా కేంద్రంలో 25 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం ను, లైబ్రరీ బిల్డింగ్ లోపల 16.50 లక్షలతో గ్రౌండ్ లెవెలింగ్, కొత్త గా నిర్మించిన టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్ ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ ఎంత ముఖ్యమో జ్ఞానం పెంపొందించుకోవడం అంతే ముఖ్యని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి చేరుకొని పుస్తక పఠన చేసుకునే అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు విద్యాలయాలు, లైబ్రరీలు ఎంతగానో దోహదపడతాయని, జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఆరుబయట పుస్తక పఠనం చేయడానికి 10 లక్షల రూపాయలతో పలు రకాల చెట్లను పెంచడం, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టుట జరుగుతుందని తెలిపారు. ములుగు జిల్లాలు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని రోడ్లను విస్తరణ పరచడానికి చర్యలు తీసుకోవడంతో పాటు కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్ ఆధునికరణ పనులను త్వరతగతిన పూర్తి చేస్తామని తెలిపారు. గ్రంథాలయాలలో పుస్తక పఠన చేసి ఉద్యోగాలు పొందిన ప్రతి ఒక్కరు ఏదైనా ఒక రూపంలో సహకరించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చెయ్యాలని, పోటీ పరీక్షల సమయంలో మధ్యాహ్న భోజనం అందించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగులు నైపుణ్యంపెంపొందించుకోవడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నదని, ఇప్పటికే ఒక ఐటీ రంగం ములుగులో ఏర్పాటు కాగా మరో రెండు ఐటి రంగాలను ఏర్పాటు చేయడానికి నాలుగు కోట్ల రూపాయలతో భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలు పర్యాటకులు తెలిసే విధంగా జిల్లా కేంద్రానికి సమీపంలోని గట్టమ్మ వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి పొందుపరిస్తామని, ములుగును ప్రేమిస్తున్నా అనే నినాదాన్ని వెలుగులోకి తేవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన హంగులతో ఏర్పాటు చేయనున్న నూతన బస్టాండ్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.అలివేలు, మున్సిపల్ కమిషనర్ సంపత్, డి సి ఓ సర్దార్ సింగ్, డీసీసీబ్యాంక్ మేనేజర్ ఇంజపెల్లి తిరుపతి, తహసిల్దార్ విజయ భాస్కర్, డీసీసీబ్యాంక్ పాలక వర్గ సభ్యులు మాడుగుల రమేష్, పోలేపాక శ్రీనివాస్, కక్కిరాల హరిప్రసాద్, దొంగల రమేష్,కొండ నరేందర్, లోకల్ పాక్స్ చైర్మన్సొబ్బక్క సత్తి రెడ్డి,కాసర్ల కుమార స్వామి,పన్నాల ఎల్లారెడ్డి, డీసీసీబ్యాంక్ ఆఫీసర్స్బ్యాంక్ సీఈఓ ఎండి వజీర్ సుల్తాన్,డిజిఎం జంపాల అశోక్, గంప స్రవంతి, బ్రాంచ్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ,వివిధ శాఖల అధికారులు, గ్రంథాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఎస్ నిఖిల్ , గ్రంథ పాలకులు బి సమ్మక్క, ప్రజా ప్రతినిధులు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిన్నరలో కొండంత చేశాం గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నాం

- సాధించిన ప్రగతికి విస్తృత ప్రచారం కల్పించాలి
- అప్పుడు, ఇప్పుడు ఆ పార్టీది గ్లోబల్ ప్రచారమే
- జిల్లా పౌరసంబంధాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో .. రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,
- ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ.డి.ఓ.సి లోని పౌరసంబంధాల శాఖ కార్యాలయం నుండి జిల్లా పౌర సంబంధా ల అధికారి పి.రాజేంద్రప్రసాద్,







మహబూబాబాద్,జూలై.22, ( నిజం న్యూస్ )గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గ్లోబల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ &ఆ పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించామన్నారు. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ జగన్, డిప్యూటీ డైరెక్టర్ మధు రాములు పాల్గొన్నారు.

## కన్నాయిగూడెం ఆశ్రమ పాఠశాలలలో వైద్య శిబిరం. డాక్టర్ అభినవ్



ఏటూరునాగారం(ములుగు) జూలై22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లా కలెక్టర్,ఐటీడీఏ పిఓ ఆదేశాల మేరకు మరియు తెలియజేసిన షెడ్యూల్ ప్రకారం, కన్నాయిగూడెం మండల పరిధిలోని రెండు ఆశ్రమ పాఠశాలల్లో వైద్యాధికారి డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో,ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగినది1.ఆశ్రమ పాఠశాల కన్నాయిగూడెం2.ఏయూపీఎస్ తుపాకులగూడెం. జ్వర పీడితులపై ఆరా తీసి జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులకు ఆర్డీటీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి,ఇతర చిన్న చిన్న జబ్బులకుచికిత్సఅందించాం.విద్యార్థులు వంట చేసే ప్రాంతాలు మరియు హాస్టళ్లను కూడా పరిశీలించడం అయినది మరియు వంట చేసే ప్రదేశాలలో సురక్షితమైన మరియు పరిశుభ్రత విధానాలను నిర్వహించాలని ఆదేశించి మరియు వ్యాధి కారకం ద్వారా సంక్రమించే వ్యాధి జాగ్రత్తలు మరియు భద్రతా చర్యల గురించి మరియు సరైన చేతులు కడుక్కోవడానికి విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత, ఏహెచ్ఎస్ ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఎంసీహెచ్ స్టాఫ్ నర్సు మంజుల, ఏఎన్ఎంలు కవిత, సవిత, ఆశావర్కర్లు, ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిపల్లి లో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించిన,ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్



రామగుండం జులై 22, (నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం గుడిపల్లి గ్రామంలో చెరువు కట్ట వద్ద వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ఖర్జూర మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా రామగుండం ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెట్టిన తన మహోత్సవ కార్యక్రమంలో.. భాగంగా గుడిపల్లి ఏపీఓ కొమురయ్య,పంచాయతీ కార్యదర్శి సంతోష్ లతో గీతా కార్మికులతో కలిసి మొక్కలు నాటడం జరిగిందని,రామగుండం ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో..ఏపిఒ కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్,గుడిపల్లి గౌడ సంఘం ప్రెసిడెంట్ లింగయ్య గౌడ్,వైస్ ప్రెసిడెంట్ స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్,అంజయ్య గౌడ్,మల్లేష్ గౌడ్,అన్వేష్ గౌడ్,ఎక్సైజ్ సిబ్బంది ప్రసాద్,ఖదీర్,శ్రావణ్, రాజు,రాజ్ కుమార్,గీత పాల్గొన్నారు.

## మానుకోటకు దాశరధి పేరు పెట్టాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి,శంతన్ రామరాజు



మహబూబాబాద్,జులై,22 టౌన్ రిపోర్టర్, హెచ్చు ప్రవీణ్ ( నిజం న్యూస్ )మానుకోట జిల్లాకు దాశరధి పేరు పెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నా తెలంగాణ కోటిరతనాల వీణ అని నినదించి తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమాలకు ప్రేరణనందించిన గొప్ప విప్లవ కవి దాశరధి అని కొనియాడారు. నాటి నైజాం నిరంకుశ పాలనపై అగ్నిధార కురిపించి ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని రగిల్చి తెలంగాణ సాయుధపోరాటంలో ముఖ్యభూమికను పోషించిన దాశరధి పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు దిక్సూచి అని అన్నారు. మరోవైపు సినిమా పాటలు రాస్తూ గొప్ప కవిగా చలనచిత్ర రంగంలో తనదైన ముద్రవేసుకొని మానుకోట ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన కవి దాశరధి అని పేర్కొన్నారు. ఇంతటి గొప్పవ్యక్తికి తగినంత గుర్తింపు, గౌరవం రాకపోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తంచేశారు. 1925లో ఇదేరోజున మానుకోట జిల్లా చిన్నగూడూరులో జన్మించిన దాశరధి నవంబర్ 5, 1987న భువినుండి దివికేగారని అన్నారు. ప్రస్తుతం దాశరధి శతజయంతి సందర్భంగా అయినా మానుకోట జిల్లాకు దాశరధి మానుకోట జిల్లాగా నామకరణం చేసి ఆమహనీయునికి ఘనమైన నివాళు లర్పించాలని ఆకాంక్షించారు. ఆదిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని కోరారు.

## ఎస్టీ కమిషన్ సభ్యుడిని మర్యాదపూర్వకంగా కలిసిన బోడ. నవీన్ నాయక్



కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 22 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను వారి స్వగృహంలో బీజేపీ గిరిజన మోర్చా వనబంధు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ. నవీన్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తగూడ మండలంలో గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను హుస్సేన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన, సంబంధిత అంశాలను %ఐటూ% పి.ఓ మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# బాల్యవివాహాలు, సైబర్ నేరాలు మాదకద్రవ్యాల అవగాహన సదస్సు

- ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్





తొర్రూరు జూలై22 ( నిజం చెప్పుతాం)జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ తొర్రూరు నందు విద్యార్థిని విద్యార్థులకు షీ టీం గురించి నూతన చట్టాల గురించి బాల్య వివాహాలు మరియు సైబర్ నేరాలు గురించి అవగాహన సదస్సు, మరియు మాదకద్రవ్యాల వలన జరిగే అనర్థాల గురించి అవగాహన సదస్సు పోలీసు కళాబృందంచే నిర్వహించడం జరిగింది." మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ తొర్రూరు,మహబూబాబాద్.తొర్రూర్ పోలీస్ స్టేషన్ పరిధి. తేది:22వ07వ2025లి విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలపై అవగాహనను కలిగి ఉండాలి. మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం:- తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ జి. ఉపేందర్‌లి మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం. :- షీ టీం ఎస్ఐ సునంద.లి మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, అంటరానితనం గురించి అందరు అవగాహన కలిగి ఉండాలి :- కళాజాత బృందం.ఈ అవగాహన కార్యక్రమం నందు తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ జి.ఉపేందర్ గారు మరియు షీ టీం ఎస్సై సునంద గారు సంయుక్తంగా అవగాహన కార్యక్రమంను నిర్వహించినారు.ఈ కార్యక్రమం నందు వారు మాట్లాడుతూ షీ టీం గురించి వివరిస్తూ- విద్యార్థిని ,విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై ,షీ టీం విధుల గురించి, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా ,మైనర్ డ్రైవింగ్, మత్తు పదార్థాలు, డ్రగ్స్ లపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్ చేయవద్దని ముఖ్యంగా విద్యార్థిని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు .దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని . ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడువైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టీ–సేఫ్ యాప్( ట్రావెల్ సేఫ్) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైనా ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని షీ టీం ను సంప్రదించడానికి లి క్యూ ఆర్‌లి కోడ్ విధానాన్ని , ఫేస్బుక్ ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. ఇంకా ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 400మంది విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గోప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ సార్ మరియు హైస్కూల్ అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి సౌభాగ్యభరోసా స్టాఫ్ జ్యోత్స్న మరియు రేణుక, మహబూబాబాద్ జిల్లా కళాజాత బృంద సభ్యులు రాజు , తిరుపతి, పృథ్వీరాజ్ ఆటపాటలతో మరియు మ్యాజిక్ షో లతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. లి తొర్రూర్ పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ. ప్రభాకర్ రెడ్డి, హెచ్ సి సారయ్య, పోలీస్ కానిస్టేబుల్ పరమేశ్వర్ మరియు ఉమెన్ కానిస్టేబుల్స్ హైమా, భార్గవి,స్వాతి పాల్గొనడం జరిగింది.

# ఏడాదిన్నర కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేశాము.

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

ఏటూరునాగారం(ములుగు) జూలై22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి.మల్సూర్ లతో కలిసి అన్ని జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం కొండంత అభివృద్ధి చేసింది, కానీ గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ సరిగ్గా ప్రచారం రావడం లేదని, క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గ్లోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రజల కళ్లకు గంతలు కడుతూ గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగాచెప్పుకోలేకపోతున్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో డిపిఆర్వోలు ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. మంచిగా పని చేసిన అధికారులను అభినందిస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాల్సిన



బాధ్యత సమాచార శాఖల అధికారులపై ఉందని తెలిపారు. ప్రధాన కార్యాలయ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో డిపిఆర్వో లకు ఆదేశాలు ఇస్తూ సమన్వయం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర స్థాయి అధికారులు ఆర్డీడీ జగన్, అన్ని జిల్లాల డిపిఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.